


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గురువారం 20 నవంబర్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08


## రైతుల ఖాతాల్లోకి

# సుఖీభవ!




అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండో విడత నిధులు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి. బుధవారం ప్రధాని నరేంద్రమోదీ కోయంబత్తూర్‌లో పీఎం కిసాన్ నిధులను విడుదల చేయగా.. అన్నదాత సుఖీభవ నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కడప జిల్లా పెండ్లిమర్రిలో విడుదల చేశారు. 46,85,838 మంది రైతులకు పెట్టుబడి సాయం రూ.3,135 కోట్ల నిధుల చెక్కును రైతులకు అందజేశారు. దీంతో పీఎం కిసాన్ రూ.2వేలు.. అన్నదాత సుఖీభవ నిధులు రూ.5వేలు కలిపి ఒక్కో రైతుకు రూ.7 వేల చొప్పున వారి ఖాతాల్లో నిధులు జమ అయినట్లు తెలుస్తోంది.



# నేను..రైతు బిడ్డనే

- ప్రకృతి సేద్యంపై దృష్టి పెట్టండి.. వ్యయాన్ని తగ్గించుకోండి
- టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి.. ఇతర రాష్ట్రాలకంటే ముందుండాలి
- నదులు అనుసంధానం చేసి తీరుతా..
- ప్రతి ఎకరాకు సాగునీరు ఇచ్చే బాధ్యత నాది
- పెండ్లిమర్రి రచ్చబండలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2 పేజీలో

## కడప జిల్లాలో..

## 1,94,047 మందికి లబ్ధి

వార్త 2పేజీలో

కడప బ్యూరో/పెండ్లిమర్రి - మేజర్‌న్యూస్

రాష్ట్ర రైతాంగం ప్రకృతి సేద్యంపై దృష్టి సారించాలి. అందుబాటులోకి వస్తున్న టెక్నాలజీని వినియోగించుకోవాలి.. సాగు వ్యయాన్ని తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రకృతి సేద్యం.. టెక్నాలజీ వినియోగంలో మన రాష్ట్రం ఎప్పుడూ ముందు ఉండాలి. అప్పుడే రైతులకు మంచి భవిష్యత్తు ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. బుధవారం కడప జిల్లా కమలాపురం నియోజక వర్గం పెండ్లిమర్రిలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ రెండోవిడత నిధుల విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతులతో ముచ్చటించారు. సాగు పద్ధతులు, కష్టనష్టాలు, ప్రభుత్వ ప్రోత్సాహాలు వంటివాటిపై సీఎం ఆరా తీశారు. మన గ్రోమోర్ సెంటర్‌ను పరిశీలించారు. అందుబాటులో ఉన్న ఎరువులు, పురుగుమందులు, డ్రోన్లు వంటివాటిని పరిశీలించి వాటి గురించి రైతులకు ఏమేరకు అవగాహన కల్పిస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. వాటి వాడకంపై రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో అన్నదాత సుఖీభవకు సంబంధించిన రూ.3,135 కోట్ల చెక్కును రైతులకు అంద జేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ..

మిగతా 2పేజీలో

## అన్నదాతలకు బాసటగా నిలిచేది

# కూటమి ప్రభుత్వం..!



8లో

### రామసుబ్బారెడ్డికి జమ్మలమడుగు

# వైసిపి ఇన్‌చార్జి బాధ్యతలు



**ఎర్రగుంట్ల,మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి ఇన్చార్జిగా ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డిని ఖరారు చేసేందుకు ఆ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మధ్య ఇన్చార్జి పదవికై పోటీ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో తుదకు ఆ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి రామసుబ్బారెడ్డి కి బాధ్యతలు అప్పగించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. బుధవారం తాడేపల్లి లోనే తన నివాస గృహంలో

..మిగతా 2పేజీలో

# రామసుబ్బారెడ్డికి జమ్మలమడుగు వైసిపి ఇన్‌చార్జి బాధ్యతలు

(మొదటి పేజీ తరువాయి)

వైయస్ జగన్ డాక్టర్ సుధీర్ రెడ్డితో భేటీ అయ్యారు ఈ సందర్భంగా జరగబోవు ఎన్నికల్లో రామసుబ్బారెడ్డి గెలుపుకు కృషి చేయాలని డాక్టర్ సుధీర్ రెడ్డిని కోరినట్లు తెలుస్తోంది. అయితే డాక్టర్ సుధీర్ రెడ్డి తనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని వైయస్ జగన్ ను గట్టిగా కోరినట్లు తెలిసింది. అయితే జగన్ మాత్రం కరాకండిగా రామసుబ్బారెడ్డి పేరును ఖరారు చేయడంతో డాక్టర్ సుధీర్ రెడ్డి అలక బూని అక్కడినుండి నిష్క్రమించినట్లు తెలుస్తోంది. పార్టీ అధిష్టానం త్వరలోనే నియోజకవర్గ ఇన్చార్జిగా రామసుబ్బారెడ్డి పేరును ప్రకటించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

# ముఖ్యమంత్రి పర్యటన భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించిన డి.ఐ.జి, జిల్లా ఎస్పీ



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెండ్లిమర్రి పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. కర్నూలు రేంజ్ డి.ఐ.జి కోయ ప్రవీణ్, కడప జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ స్వయంగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. హెలిప్యాడ్, రచ్చబండ వేదిక, పార్కింగ్, తదితర ప్రదేశాలను కడప జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, పోలీస్ అధికారులను అప్రమత్తం చేశారు. ఎలాంటి ఘటనలకు తావులేకుండా విధులు సమర్ధవంతంగా నిర్వర్తించాలని సూచించారు.

# వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన తుమ్మిశెట్టి సునీల్



**గోపవరం, మేజర్‌న్యూస్:** వైయస్సార్సీపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని బుధవారం తాడేపల్లి వైసీపీ పార్టీ కేంద్ర కార్యాలయం నందు కడప జిల్లా బద్వేల్ మున్సిపాలిటీ వైయస్సార్సీపి పార్టీఉపాధ్యక్షుడు తుమ్మిశెట్టి సునీల్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ పాలనలో వైసీపీ కార్యకర్తలు యువత పడుతున్న ఇబ్బందులను వైయస్ జగన్మోహన్ రెడ్డికి వివరించగా రానున్నది మన ప్రభుత్వం కార్యకర్తలు ఏ ఒక్కరు అధైర్య పడవద్దు అని వైసిపి కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తే ఆదుకునేందుకు రాష్ట్ర నాయకత్వం అన్ని విధాల వారికి చేదోడువాదోడుగా ఉంటుందని భరోసా కల్పించారని ఆయన తెలిపారు.. ఈ కడప జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి బద్వేల్ మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు తమ్మిశెట్టి సునీల్ కలిశారు.

# అట్లూరు విద్యుత్ శాఖ ఏఈగా గొడుగునూరు కృష్ణ బాధ్యతలు స్వీకరణ



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ గా బద్వేల్ విద్యుత్ శాఖలో జూనియర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న గొడుగునూరు కృష్ణ బుధవారం అట్లూరు విద్యుత్ శాఖ ఏఈ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు అనంతరం ఆయనకు విద్యుత్ శాఖ సిబ్బంది శాలువాలు, పూలమాల వేసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు ఇక్కడ ఏఈగా పనిచేస్తున్న విజయ్ కుమార్ ప్రమోషన్ మీద డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా కడప స్టోర్ కు బదిలీ పై వెళ్లారు ఈ సందర్భంగా ఏఈ గొడుగునూరు కృష్ణ మాట్లాడుతూ రైతులకు వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తానని తెలిపారు

# నేనూ రైతుబిడ్డనే

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర రైతాంగం ప్రకృతి సేద్యంపై దృష్టి సారించాలి. అందుబాటులోకి వస్తున్న టెక్నాలజీని వినియోగించుకోవాలి.. సాగు వ్యయాన్ని తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రకృతి సేద్యం.. టెక్నాలజీ వినియోగంలో మన రాష్ట్రం ఎప్పుడూ ముందు ఉండాలి. అప్పుడే రైతులకు మంచి భవిష్యత్తు ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. బుధవారం కడప జిల్లా కమలాపురం నియోజక వర్గం పెండ్లిమర్రిలో అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ రెండోవిడత నిధుల విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతులతో ముచ్చటించారు. సాగు పద్దతులు, కష్టనష్టాలు, ప్రభుత్వ ప్రోత్సాహాలు వంటివాటిపై సీఎం ఆరా తీశారు. మన గ్రోమోర్ సెంటర్‌ను పరిశీలించారు. అందుబాటులో ఉన్న ఎరువులు, పురుగుమందులు, డ్రోన్లు వంటివాటిని పరిశీలించి వాటి గురించి రైతులకు ఏమేరకు అవగాహన కల్పిస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. వాటి వాడకంపై రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో అన్నదాత సుఖీభవకు సంబంధించిన రూ.3,135 కోట్ల చెక్కును రైతులకు అంద జేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ..

నేను రైతు బిడ్డను, మా తండ్రి వ్యవసాయం చేస్తుంటే నేను కూడా సహకరించాను. అన్నదాతలు వ్యవసాయంలో పాత విధానాల్ని వదిలి కొత్త మార్గాల్ని ఆన్వేషించాలి. కొన్ని ప్రభుత్వాలు ఆదుకుంటాయి, మరికొన్ని ఆదుకోవు. అప్పుడు రైతుల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారుతుంది. ప్రధాని నరేంద్ర మోడీ చెప్పినట్లుగా వ్యవసాయ రంగంలో మార్పులు రావాలని, ప్రకృతి సేద్యం వైపు రైతులు చూడాలని, ప్రకృతి సేద్యంలో రాష్ట్ర ముందు ఉండాలన్నారు. కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్లు ఉన్నాయి కాబట్టే రైతులకు మేలు జరుగుతోంది. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటివాటిల్లో మనం ముందు ఉండాలి. రైతులు అందరూ ఆధునిక టెక్నాలజీ వినియోగిస్తేనే సాగు వ్యయం తగ్గుతుంది. ఎన్ని ఇబ్బందులు వచ్చినా.. నదులు అనుసంధానం చేసి ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. 2024 జనవరి 19న 'రా కదిలి రా' కార్యక్రమం కోసం కమలాపురం వచ్చాను. నాడు ఏ ఉత్సాహంతో ఉన్నారో.. ఇప్పుడూ అదే ఉత్సాహంతో ఉన్నారు. కడపలో నిర్వహించిన మహానాడును విజయవంతం చేశారు. మహానాడు ద్వారా కడప గడ్డ మీద తెదేపా సత్తా ఏంటో నిరూపించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చాం. హామీల అమలు సాధ్యమేనా అని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశాం. ఇప్పటి వరకు 46.85 లక్షల మంది రైతులకు రూ.14 వేల చొప్పున జమ చేశాం. గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక విధ్వంసం జరిగింది. ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నాం. రైతుల పట్ల మా ప్రభుత్వానికి ఉండే చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం.

## చెప్పినవన్నీ అమలు చేసి చూపిస్తున్నాం..

సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించినప్పుడు అందరూ ఇది సాధ్యమా అని అనడం జరిగిందని, కానీ రాష్ట్రంలో సూపర్ హిట్ అనుకునే స్థాయిలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధికారంలోకి వచ్చిన పదిహేను నెలల్లోని మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, స్త్రీ శక్తి ఉచిత బస్సు, దీపం 2, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, 20 లక్షల ఉద్యోగాలు మెగా డీఎస్సీ పథకాలను అమలు చేశామన్నారు. రైతన్నకు ఏడాదికి రూ.20వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చామని అందులో భాగంగా మొదటి విడతగా ఆగస్టులో రూ.3174 కోట్లు, రెండో విడతగా ఇప్పుడు రూ3135 బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 46,85,838 మంది అన్నదాతలకు రెండు



విడతలుగా ఒక్కొక్కరికి రూ 14000 రూపాయల చొప్పున రూ. 6309.44 కోట్లు జమ చేయడం జరిగిందని, మూడో విడతలో జమ చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని, అభివృద్ధి ఆగిపోయిందని వెసులుబాటు లేకుండా పోయిందని చెప్పిన మాట నిలబెట్టుకున్నమని సీఎం తెలిపారు.

## ముఖ్యమంత్రికి ఘన స్వాగతం!

అన్నదాత సుఖీభవ– పీఎం కిసాన్ రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొనేందుకు వైఎస్ఆర్ కడప జిల్లా కమలాపురం నియోజక వర్గం పెండ్లిమర్రి మండలంకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రజాప్రతినిధులు, అధికారుల నుంచి ఘన స్వాగతం లభించింది. వెల్లటూరు జడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు ఆయన చేరుకోగానే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, కడప శాసనసభ్యులు రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, ఎమ్మెల్సీ బి.రాంగోపాల్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి తోపాటు కడప, పులివెందుల ఆర్డీఓ లు జాన్ ఇర్విన్, చిన్నయ్య, టీడీపీ నాయకులు ఆర్. శ్రావణ్ రాజ్ రెడ్డి తదితరులు నాయకులు స్వాగతం పలికారు.

## వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన సీఎం..

అందరిని పేరుపేరునా పలకరించిన సీఎం అక్కడి నుంచి 2.35 గం.లకు రోడ్డు మార్గాన మన గ్రోమోర్ సెంటర్ (ఫెర్టిలైజర్ షాప్)కు చేరుకుని రైతులతో ముఖాముఖి నిర్వహించారు. పెండ్లిమర్రి ప్రజావేదికలో పాల్గొన్న సీఎం బాబు అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ రెండో విడత నిధులు విడుదల చేశారు. అనంతరం అక్కడి నుంచి మండల పరిధిలోని చిన్న దాసర పల్లెలో వ్యవసాయ క్షేత్రంను సందర్శించారు. సహజ సాగు పద్ధతిలో సాగు చేస్తున్న ఉద్యాన పంటలను పరిశీలించి సీఎం సంతోషం వ్యక్తం చేశారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా జీవ ఎరువులను, పురుగు మందులను పిచికారి చేసే విధానము.. టెక్నాలజీ వాడకంపై అధికారులు సీఎంకు వివరించారు. పంటల సస్య రక్షణ, సాగు విధానం లో పాటించే మేళ కువలు,పంటల దిగుబడి, మార్కెటింగ్ వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.



# కడప జిల్లాలో లబ్ధి..



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : వైఎస్సార్ కడప జిల్లాలోఅన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధుల విడుదల వివరాలను పరిశీలిస్తే. జిల్లాలో మొత్తం 1,94,047 మంది లబ్ధిదారులు. వారికి సంబంధించి రాష్ట్ర వాట రూ.97.02 కోట్లు విడుదల. అదేవిధంగా పిఎం కిసాన్ మొత్తం: రూ.34.35 కోట్లు. మొత్తం చెల్లింపు: రూ.131.37 కోట్లు.**

**కమలాపురం నియోజక వర్గంలో..** లబ్దిదారుల సంఖ్య 30,700 రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.15.35 కోట్లు. పీఎం కిసాన్ రూ.5.32 కోట్లు కలిపి మొత్తం రూ.20.67 కోట్లు.

**బద్వేల్ నియోజక వర్గంలో:** లబ్దిదారుల సంఖ్య 34,148 రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.17.07 కోట్లు పిఎం కిసాన్ రూ.6.17 కోట్లు కలిపి మొత్తం రూ.23.25 కోట్లు

**జమ్మలమడుగు నియోజక వర్గంలో:**
లబ్దిదారుల సంఖ్య 35,184 రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.17.59 కోట్లు పిఎం కిసాన్ రూ.6.22 కోట్లు కలిపి మొత్తం రూ.23.81 కోట్లు

**కడప నియోజక వర్గంలో:** లబ్దిదారుల సంఖ్య 1,576 రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.0.79 కోట్లు పిఎం కిసాన్ రూ.0.19 కోట్లు కలిపి మొత్తం రూ.0.98 కోట్లు

**మైదుకూరు నియోజకవర్గంలో:** లబ్దిదారుల సంఖ్య 34,081 రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.17.04 కోట్లు పిఎం కిసాన్ రూ.6.15 కోట్లు కలిపి మొత్తం రూ.23.19 కోట్లు

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో:** లబ్దిదారుల సంఖ్య 10,326 రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.5.16 కోట్లు పిఎం కిసాన్ రూ.1.85 కోట్లు కలిపి మొత్తం రూ.7.02 కోట్లు

**పులివెందుల నియోజకవర్గంలో:** లబ్దిదారుల సంఖ్య 41,980 రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.20.99 కోట్లు పిఎం కిసాన్ రూ.7.32 కోట్లు కలిపి మొత్తం రూ.28.31 కోట్లు **రాజంపేట నియోజకవర్గంలో.**
లబ్దిదారుల సంఖ్య 6,052 రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.3.03 కోట్లు పిఎం కిసాన్ రూ.1.12 కోట్లు కలిపి మొత్తం రూ.4.14 కోట్లు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఖాజీపేట లో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ హాజీ గౌస్ మాట్లాడుతూ భారతదేశానికి మొట్ట మొదటి మహిళా ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గున్నంపాటి వెంకటరమణ, ఓబుల్ రెడ్డి, పాల్గొన్నారు.

## అడ్వెంచర్ క్యాంపునకు వైవియూ ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు




వై.వి.యు., పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :యోగి వేమన విశ్వవిద్యాలయ పరిధిలోని జాతీయ సేవా పథకం వాలంటీర్లు హిమాచల్ ప్రదేశ్ లోని మనాలి అడ్వెంచర్ క్యాంపు నకు బుధ వారం బయలుదేరి వెళ్లారు. వై.వి.యూ. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా.ఎన్. వెంకటరామిరెడ్డి కడప రైల్వే స్టేషన్‌కి వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అడ్వెంచర్ క్యాంపులో అద్వితీయమైన పాత్రను పోషించి విద్యాలయానికి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ అడ్వెంచర్ క్యాంపు నకు కంటింజెంట్ లీడర్‌గా యోగివేమన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే.లలితా వ్యవహరిస్తున్నారు. వై వి యూ పీజీ కళాశాల, పులివెందుల, ప్రభుత్వ మహిళా కళాశాల, కడప ఆర్ట్స్ కళాశాల, ఎస్కే ఆర్ అండ్ ఎస్కేఆర్ మహిళా డిగ్రీ కళాశాల, శ్రీహరి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పదిమంది బయలుదేరి వెళ్లారు. పది రోజుల పాటు జరిగే అడ్వెంచర్ క్యాంపులో వీరి సాహసాలను ప్రదర్శించనున్నారు.

## పశువుల ఉత్పత్తిని పెంచడమే లక్ష్యం

### పశుగణాభివృద్ధి ఈవో సుధాకర్ రెడ్డి



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** పశువుల ఉత్పత్తిని పెంచడం రైతులకు మేలు జాతి పైదూడలు అందించే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పశుగణాభివృద్ధి జిల్లా ఎగ్జిక్యూటివ్ అధికారి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం పగిడాల గ్రామంలో రాష్ట్రీయ గోకుల మిషన్ పశుసంవర్ధక శాఖ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువుల గర్భకోశ వ్యాధుల ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు పశువైద్యల ద్వారా పశువుల్లో వచ్చే గర్భకోశ వ్యాధులకు చికిత్సలుచేయించుకోవాలన్నారు ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన కృత్రిమ గర్భధారణలో పైదూడులే పొందెందుకు అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్నిపాడి రైతులు అందిపుచ్చుకొని మేలు జాతి పై దూడలను అభివృద్ధి పరచుకోవచ్చనితెలిపారు గోపవరం పశు వైద్య కళాశాల గర్భకోశ వ్యాధి నిపుణులు పృథ్వి రెడ్డి మాట్లాడుతూ పశువుల్లో వచ్చే గర్భకోశ వ్యాధుల పట్ల పాడి రైతులు నిర్లక్ష్యం వహించకుండా సకాలంలో చికిత్సలు అందించాలన్నారు గ్రామాల్లో నిర్వహించే పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు గాదె గూడూరు పశువైద్యులు ప్రదీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులపై పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు సకాలంలో టీకాలు చికిత్సలు అందిస్తే పశువుల ఆరోగ్యానికి ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు ఈ శిబిరంలో పశువుల్లో చూడి నిర్ధారణ, గర్భకోశ వ్యాధుల చికిత్సలు, దూడల్లో నట్టలనివారణ తదితర చికిత్సలు అందించారు పాడి రైతులకు మినరల్ మిక్సర్ ప్యాకెట్లు ఖనిజ లవణ బ్లాక్ లను పంపిణీ చేశారు.ఈ వైద్యశిబిరంలో పశు వైద్యులు శివ జ్యోతి లక్ష్మీదేవి సిబ్బంది సిద్దేశ్వరి పావని భాష గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఈకేవైసీ తప్పనిసరి

### - ఎంపీడీవో సుబ్బారెడ్డి - ఎపిఓ లక్ష్మీనారాయణ



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలంలోని ఉపాధి హామీల పని చేసే కూలీలకు ఈ కేవైసీ పూర్తి చేయాలని ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలియజేశారు. బుధవారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుబ్బారెడ్డి, ఏపిఓ లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ 2026 27, సంవత్సరం సంబంధించి మండలంలో ఉపాధి హామీ పథకంలో చేయు పనులను గ్రామాలలో ఈ నెల చివరి లోపు గుర్తించాలని తెలిపారు.ఉపాధి హామీ కూలీలకు ఈకెవైసి పూర్తి చేయించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలోఉపాధి హామీ ఈసీ ఇందిరా ప్రియాంక, టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కడప బాలోత్సవం-3ను విజయవంతం చేయండి



**లింగాల, మేజర్‌న్యూస్:**లింగాల మండలంలోని బోనాల మరియు లింగాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల్ని,ఉపాధ్యాయినీలను ఉపాధ్యాయులు బాలోత్సవంలో పాల్గొనాలని కోరడం జరిగింది. తల్లిదండ్రులు కూడా పిల్లలను నవంబర్ 29 30 తేదీలలో కడప పట్టణంలోని మరియాపురం నందలి సెయింట్ జోసెఫ్ బాలిక ఉన్నత పాఠశాల ఆవరణంలో జరిగే కడప బాలోత్సవం 3 జయప్రదం చేసి వారిని ప్రోత్సహించాలనీ,తద్వారా పిల్లలలో దాగివున్న సృజాత్మక వెలికితీసే సాంస్కృతిక,విద్యాపరమైన అంశాల పోటీలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించి భవిష్యత్తు పౌరులుగా రూపొందుతారని తెలిపారు.ఈ సమావేశంలో బోనాల ఇన్చార్జ్ శ్రీరాములు లింగాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, బోనాల గ్రామస్తుడు హరినాథ్ రెడ్డి అలాగే బాలోత్సవం సభ్యులు బాలశివ, చిన్నయ్య పాల్గొనడం జరిగింది.

## జోగులాంభ శక్తిపీఠం నుంచి అమ్మవారి ఆశీస్సులతో ప్రారంభమైన మహా పాదయాత్ర



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల తాలూకా లింగాల మండలం అంబ కపల్లె వైఎస్ఆర్సిపి నాయకులు మహా పాదయాత్ర గురుస్వామి బండి శ్రీనివా సరెడ్డి బృంధం శబరిమల మహా పాదయాత్ర పూజలో పాల్గొన్న వైసీపీ నేతలు వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శంకర్ రెడ్డి, ఇరుముడి ధరించి మహపాదయాత్ర ప్రారంభిస్తున్న సందర్బంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో వైసీపీ నేతలు వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శంకర్ రెడ్డిలు గద్వాల జోగులాంబ ఆల యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని అశీర్వాదాలు తీసుకు న్నారు. మహా పాదయాత్ర సందర్భంగా 34 రోజులపాటు అయ్యప్ప మాల ధరించి ఇరుముడితో పాదయాత్రగా శబరిమలై వెళుతున్న స్వాములు అందరికీ మంచి ఆయురారోగ్యాలతో పాదయాత్ర సజావుగా జరిగేలా దేవుడు ఆశీర్వదించాలని ఈ సందర్భంగా వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శంకర్ రెడ్డిలు ఆకాంక్షించారు.

## మినీ గోకులాలకు దరఖాస్తుల స్వీకరణ



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని మినీ గోకులాలు నిర్మించుకొనుటకు రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని ఎంపీడీవో మహబూబ్బి తెలిపారు. బుధవారం ఆమె ఉపాధి సిబ్బందితో మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం నుండి 20 వేల రూపాయలు. చెల్లించినట్లయితే 1,80,000 ప్రభుత్వము నుండి మినీ గోకులాల లబ్ధిదారుల అకౌంట్లో జమవుతుం దని ఆమె అన్నారు. ఈ మినీ గోకులాల దరఖాస్తు కు ఒక కమిటీని ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరులో పీఎం కిసాన్ 21వ విడత ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్:** కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరులో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 21వ విడత నిధుల విడుదల ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం బుధవారం మధ్యాహ్నం 1.30 గంటల నుండి 4 గంటల వరకు నిర్వహించారు. కోయంబత్తూరులో జరిగిన దేశవ్యాప్త కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించగా, అన్నదాతల బ్యాంకు ఖాతాల్లోకి రూ.2,000 చొప్పున నేరుగా జమ చేశారు. కార్యక్రమ సమన్వయ కర్త డా. కే. అంకయ్య కుమార్ మాట్లాడుతూ ఈ పథకం 2019 ఫిబ్రవరి 2వ తేదీ నుండి అమల్లోకి వచ్చి ప్రతి సంవత్సరం రైతులకు మూడు విడతల్లో మొత్తం రూ.6,000 ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. దేశవ్యాప్తంగా 25 కోట్ల మంది రైతులు ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించేలా అధికారిక వేదికలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు. వ్యవసాయ పరిశోధనా స్థానం ఊటుకూరు ప్రధాన శాస్త్రవేత్త డా. జి. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పీఎం కిసాన్ పథకం రైతుల ఇన్పుట్ ఖర్చుల భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. విచక్షణారాహిత్యంగా ఎరువులు, పురుగుల మందులు వాడడం వల్ల భూసారం తగ్గిపోవడంతో పాటు పర్యావరణ కాలుష్యం పెరుగుతుందని, దీనికి ప్రత్యామ్నాయంగా ప్రకృతి వ్యవసాయాన్నే ఉత్తమ మార్గంగా సూచించారు. తమ పరిశోధనా కేంద్రం ద్వారా నాణ్యమైన జీవన ఎరువులను రైతులకు అందిస్తున్నామని తెలిపారు. ఆత్మ పదక సంచాలకులు డా. ఎస్. విజయలక్ష్మి మాట్లాడుతూ పీఎం కిసాన్ నిధులు రైతుల అవసరాలను తీర్చడంలో మేలైన సహాయాన్ని అందిస్తున్నాయని పేర్కొన్నారు. త్వరలో ప్రధాని దక్షిణ భారత ప్రకృతి వ్యవసాయ శిఖరాగ్ర సమావేశాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయంతో నేల సేంద్రియ కర్బనం పెంచి మెరుగైన దిగుబడులు సాధించవచ్చని అన్నారు. కార్యక్రమం సందర్భంగా రైతుల కోసం పలు ప్రదర్శనలు నిర్వహించబడినాయి. డా. వి. శిల్పకళ శనగ విత్తన శుద్ధి కోసం ట్రైకోడెర్మా జీవశిలీంద్ర నాశినీ వినియోగంపై ప్రదర్శన ఇచ్చారు. ఉద్యాన శాస్త్రవేత్త డా. ఎస్. మానస "భార్గవ్ మిశ్రమం" తయారీపై మార్గదర్శనం అందించారు. డా. శ్రీవల్లి సత్య ప్రజలన చిరుధాన్యాల సాగు మరియు విత్తనోత్పత్తి పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డా. ఎస్. ప్రశాంతి, డా. వి. శిల్పకళ, డా. టి.మహేష్ బాబు, డా. ఎస్. మానస, కార్యాలయ సిబ్బంది, 200 మందికి పైగా రైతులు మరియు వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.

### రైతులకు బాసటగా

## కూటమి ప్రభుత్వం



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంఅన్నదాతలకు బాసటగా నిలుస్తూ కిషన్ సమ్మాన్ నిధి అన్నదాత సుఖీభవ రెండవ విడత నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం విడుదల చేసిన సందర్భంగాపి. టంగుటూరు సహకార సంఘం చైర్ పర్సన్ మానికింది ఖాదర్ బాషా కడప టిడిపి పార్లమెంటు తెలుగు రైతు కార్యనిర్వక కార్యదర్శి ఈదుల జగన్ మోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు కిసాన్ సమ్మాన్ నిధిరూ2,000 వేలు రెండో విడత అన్నదాత సుఖీభవ రూ5,000 వేలు రైతుల బ్యాంకుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు అన్ని విధాల సహకారం అందించడం జరుగుతుందన్నారు రాయితీతో వ్యవసాయ పనిముట్లు రైతుల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు రైతులకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవను అందించడం జరిగింది అన్నారు ముఖ్యమంత్రి ఈ పథకాల నిధులను రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయడంపై సహకార సొసైటీలో రైతులతో సమావేశమై వివరించారు

## ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం

### ఇందిరాగాంధీ చిత్రపటానికి ఘన నివాళి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** భారతరత్న, మాజీప్రధాని ఇందిరాగాంధీ రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యమని కాంగ్రెస్ కమిటీ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. బుధవారం ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. 16 ఏళ్లు దేశ ప్రధానిగా ఇందిర సేవలు అందించారని, ఒక చరిత్రకారిణి, చరితార్థురాలని కీర్తించారు. గరీబీ హఠావో, బ్యాంక్ ల జాతీయకరణ, రాజభరణాల రద్దు, హరిత విప్లవం, పేదలకు భూ పంపిణి, డ్వాక్రా పథకం అమలు, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, బంగ్లాదేశ్ విముక్తి తదితర ఆమె పరిపాలన దక్షతకు మచ్చు తునకలని అన్నారు. బంగ్లాదేశ్ విముక్తి సందర్భంగా బిజెపి అగ్రనేత వాజ్ పేయ్ ఇందిరమ్మ ని దుర్గామాత గా అభివర్ణించారన్నారు. దేశ సమైక్యత, సమగ్రత, సార్వభౌమత్వం కోసం ఆత్మబలిదానం చేసిన అమరజీవి అన్నారు. కేంద్ర, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి సతిమణి అలివేలమ్మ, కాంగ్రెస్ నాయకులు బండారు వెంకటేష్, నాగరాజు, రమణ, వినయ్ పాల్గొన్నారు.

## చాపాడు శాఖ గ్రంథాలయంలో ఇందిరా గాంధీ జయంతి



**చాపాడు మేజర్‌న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలల్లో భాగంగా 6వరోజు బుధవారం మహిళా దినోత్సవం రోజున చాపాడు శాఖ గ్రంథాలయ అధికారి జె.శివ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ. ఇందిరాగాంధీ ఉత్తరప్రదేశ్ లోని అలహాబాద్ లో 1917వ సంవత్సరం నవంబర్ నెల 9వ తేదీన జన్మించారని. అలాగే 1966లో భారత దేశము మొదటి మహిళా ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారన్నారు. భారత దేశము మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ,తల్లి శ్రీమతి కమలా నెహ్రూ కుమార్తె ఇందిరాగాంధీని సిక్కు వ్యతిరేక ఉద్యమాల కారణంగా 1984వ సంవత్సరం అక్టోబర్ నెల 31వతేదిన చంపబడ్డారని అన్నారు.అనేక పర్యాయలు దేశ ప్రధానిగా ఇందిర సేవలు అందించారని, ఒక చరిత్రకారిణి, చరితార్థురాలని కీర్తించారు. పేదలకు భూ పంపిణి, డ్వాక్రా పథకం అమలు, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, బంగ్లాదేశ్ విముక్తి తదితర ఆమె పరిపాలన దక్షతకు మచ్చు తునకలని అన్నారు.ఈ కార్యక్రమంలో 8మంది మహిళా ఉద్యోగులు గ్రంథాలయ అధికారి జె.శివశంకర్‌రెడ్డి బీడీసీ రవిశంకర్ రెడ్డి వెలుగు ఉద్యోగులు పాఠకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు రాధా నరసింహరాజు ఉదారతకు ప్రశంసలు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు బాలికల ఉన్నత పాఠశాలలో 2025-26 విద్యాసంవత్సరంలో పదవ తరగతి పరీక్ష రాస్తున్న 66 మంది విద్యార్థినులకు 10వ తరగతి పబ్లిక్ పరీక్ష ఫీజు రూ. 8,250/- రూపాయలను పాఠశాల గణిత ఉపాధ్యాయులు కె.రాధా నరసింహరాజు స్వచ్ఛందంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీమతి గంగాభవాని దేవి నగదు రూపంలో అందజేశారు.గత మూడు సంవత్సరాలుగా పదవ తరగతి విద్యార్థినుల పరీక్ష ఫీజులను చెల్లిస్తూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడుతున్న రాధా నరసింహరాజు గారి సేవా కార్యక్రమం పాఠశాల వర్గాలను ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు పదవ తరగతి విద్యార్థులు కలిసి శ్రీ రాధా నరసింహరాజు గారికి అభినందనలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు చూపే ఈ సేవా భావం మరెందరికి ఆదర్శంగా నిలుస్తుందని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.

## బద్వేల్ పట్టణంలోని శ్మశాన వాటికలలో తక్షణమే మౌలిక వసతులు కల్పించాలి

### శ్మశానవాటికలను అభివృద్ధి చేయడంలో అధికారులు, పాలకవర్గాలు వైఫల్యం

### డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శ్మశాన వాటికల సందర్శన




బద్వేల్ మేజర్‌న్యూస్ : బద్వేల్ పట్టణంలోని స్మశాన వాటికలలో మౌలిక వసతులను తక్షణమేకల్పించాలనిస్మశానవాటికలను అభివృద్ధి చేయడంలో మున్సిపల్ అధికార పాలకవర్గాలు నిర్లక్ష్య వైఖరి వీడాలనిడివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. బుధవారంఈ బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నెల్లూరు రోడ్డులోని హిందూ స్మశాన వాటికను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ బద్వేలు పురపాలక సంఘం దినదినాభివృద్ధి చెందుతూ కాలజ్ఞాని బ్రహ్మంగారు చెప్పినట్టు బద్వేలు బస్తీగా రూపాంతరం చెందుతూ పట్టణంలో నివసిస్తూన్న ప్రజలు నానాటికి పెరుగుతున్నప్పటికీ జనాభాకు అనుగుణంగా పురపాలక సంఘ పరిధిలో స్మశాన వాటికలు లేవని, ప్రస్తుతం ఉన్న స్మశాన వాటికల పరిస్థితి కూడా చాలా దీనావస్థలో ఉందని, స్మశానవాటికలలో కనీస మౌలిక వసతులు కూడా లేవని, చనిపోయిన వ్యక్తి చివరి మజిలీకి కూడా బంధువులు అనేక అవస్థలు పడి అంత్యక్రియలు నిర్వహించాల్సిన దుస్థితి ఏర్పడిందని, మున్సిపాలిటీ పరిధిలో ఏ స్మశాన వాటికలో కూడా కర్మకాండలు నిర్వహించుకొనుటకు, స్నానాలు చేయుటకు సరైన వసతి లేదని, అన్ని స్మశాన వాటికలు కంపచెట్లతో నిండి భయంకర స్థితిలో ఉన్నాయని, నెల్లూరు రోడ్డు స్మశాన వాటిక ఈ మధ్య కురిసిన వర్షాలకు పూర్తిగా నీటితో నిండిపోవడంతో ఇక్కడ అంత్యక్రియలు నిర్వహించుకొనుటకు ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, పురపాలక సంఘ పరిధిలో స్మశానవాటికలలో మౌలిక వసతులు శూన్యమని, స్మశాన వాటికల అభివృద్ధిని మున్సిపల్ అధికార పాలకవర్గాలు పూర్తిగా విస్మరించారని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు,ప్రజా ప్రతినిధులు స్మశాన వాటికల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు శాశ్వతమైన చర్యలను చేపట్టాలని లేనిపక్షంలో పట్టణ ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్ షరీఫ్, కార్యదర్శి షేక్ ఆదిల్, రూరల్ కార్యదర్శి ఎం. ఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్. ప్రవీణ్ కుమార్, సి. సుధాకర్, పట్టణ నాయకులు ప్రసాద్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మేమింతే... రోడ్లపైనే వాహనాలు నిలిపేస్తాం

### రహదారులపై ఆక్రమణలు - ట్రాఫిక్ సమస్యలుసమస్యల సుడిగుండంలో ప్రజలు - పట్టించుకోని నగరపాలక సంస్థ అధికారులు

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలో రోజురోజుకు రోడ్లపై ఆక్రమణలు పెరిగిపోతున్న నగరపాలక సంస్థ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ప్రధాన రహదారిలో ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ మొదలుకొని వై జంక్షన్ అటు నుండి మొదలుకొని అప్సరా సర్కిల్ అక్కడనుండి కృష్ణ సర్కిల్, తదితర ప్రాంతాలలో ఇరువైపులా కొందరు వ్యాపారస్తులు ఇష్టారాజ్యంగా రోడ్డుపైనే శాశ్విత షెడ్లు దుకాణాలు ఏర్పాటు చేశారు. వినియోగదారులు వారి వాహనాలను రహదారులపై నిలుపుతున్నారు, ఈ కారణంగా తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. విద్యార్థులు పాఠశాలలకు, ఉద్యోగులు కార్యాలయాలకు వెళ్లి రావడానికి ఎక్కువ సమయం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదంటున్నారు. నిత్యం నగరంలో నగరపాలక సంస్థ అధికారులు తిరుగుతున్న వారు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్ల రోజు రోజుకు ఆక్రమణలు పెరిగిపోతున్నాయని నగర ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధించిన నగరపాలక సంస్థ అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమణాలు తొలగించి రాకపోకలు సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని నగర ప్రజల కోరుతున్నారు.



## కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలు స్వాధీనం చేసుకుంటాం

### ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి



కడప రూరల్ మేజర్‌న్యూస్: కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకుని, కార్పొరేషన్కు స్వాధీనం చేస్తామని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. నగరంలోని 28 డివిజన్ మాచుపల్లి బస్టాండ్ పరిధిలో బుధవారం ఆమె సంబంధిత అధికారులతో కలిసి మన కడప-స్వచ్ఛ కడప కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజా సమస్యలను ప్రజా సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నివాసాల్లోని వ్యర్థాలను మురుగు కాలువల్లో వేయడం వల్ల మురుగు తొలగక, వర్షం నీరు రోడ్లపై చేరుతుందని చెప్పారు. రెండు రోజుల్లో పూర్తిగా కాలువలలోని పూడిక తీయడం జరుగుతుందన్నారు. ఇంటి వద్దకే వచ్చే చెత్త వాహనానికి చెత్తను ఇచ్చి కడపను స్వచ్ఛ కడప గా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వైసిపి నాయకులు స్థలాన్ని కబ్జా చేశారని, స్వాధీనం చేసుకోవాలని ఆమె అధికారులకు సూచించారు. కబ్జా అయిన స్థలాలు అన్ని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ స్థలంగా బోర్డులు ఏర్పాటు చేస్తామని, అప్పుడు ప్రభుత్వ స్థలంగా ప్రజలకు తెలుస్తుందని, కబ్జాకు పాల్పడితే ప్రజలే వారికి బుద్ధి చెబుతారని అన్నారు. ప్రభుత్వ స్థలాలు లేక సచివాలయాలు, అంగన్వాడి కేంద్రాల కు ప్రభుత్వం అద్దె చెల్లించే పరిస్థితి ఉందన్నారు. కబ్జాకు గురైన స్థలాలు స్వాధీనం చేసుకుంటే అటువంటి వాటికి ఉపయోగపడతాయని చెప్పారు. ట్రాఫిక్కు ఇబ్బంది కలిగేలా రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేయకూడదని, గట్టి చర్యలు తీసుకుంటే మరోసారి అలా చేయరన్నారు. కడపను స్వచ్ఛ కడపగా తీర్చిదిద్దుడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన



పులివెందుల మేజర్ న్యూస్: లింగాల మండలం కామ సముద్రం లో బుధవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పులివెందుల వైయస్ రాజారెడ్డి కంటి వైద్యాశాల మరియు ఎల్ వి ప్రసాద్ కంటి వైద్య విజ్ఞాన సంస్థ సహకారం తో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పోతిరెడ్డి వెంకట నారాయణ రెడ్డి, గ్రామ పెద్దలు జయరామి రెడ్డి, వైయస్ రాజారెడ్డి మరియు ఎల్ ప్రసాద్ కంటి వైద్యాశాల మేనేజర్ కోటి గౌడ్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట నారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక నేత్ర చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. దృష్టి లోపం ఉన్నవాళ్లు పట్టణాలకు వెళ్లి వ్యయ ప్రయాసలు భరించి కంటి పరీక్షలు చేయించుకోవాలి అంటే ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కామ సముద్రం గ్రామం లో నిర్వహించిన సామాజిక కంటి వైద్య శిబిరం లో 50 మంది కి పరీక్షలు చేయించుకోగా 20 మందికి కంటి శస్త్ర చికిత్స లు అవసరం అయ్యాయి. ఈ 20 మందికి ఎల్ వి ప్రసాద్ మరియు వై యస్ రాజారెడ్డి కంటి వైద్యశాల లో ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తాయని అన్నారు.ఇలాంటి పేదల ముంగిటకి వచ్చి కంటి పరీక్షలు నిర్వహించడం శుభపరిణామం అన్నారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలను తాము ఎప్పటికి ప్రోత్సహిస్తామన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు,ఆసుపత్రి సిబ్బంది టెక్నీషియన్ లు అనీల్ కుమార్, నరేంద్ర, బాలకృష్ణ, కళ్యాణ్ బాబు గ్రామస్థులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న బీటెక్ రవి




**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల జెడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి తుంగభద్ర ప్రోజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకంలో భాగంగా అన్నదాతకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం చేస్తామన్న సూపర్ సిక్స్ హామీని నిలబెట్టుకుంటూ... మొదటి విడత కింద ఒక్కో రైతుకు రూ.7000 చొప్పున 2025 ఆగస్టు 2వ తేదీన రైతు ఖాతాల్లో జమ చేసిన రాష్ట్ర ప్రభుత్వం... నేడు 19.11.2025 రోజున రెండో విడత నిధులను విడుదల చేస్తోంది. ఇందులో భాగంగా పులివెందుల నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ రెండవ విడత పంపిణి కార్యక్రమం.ఈ కార్యక్రమంలోపులివెందుల నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## చింతకొమ్మదిన్నె శాఖా గ్రంథాలయంలో జాతీయ సమైక్య దినోత్సవం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంలో చింతకొమ్మ దిన్నె శాఖాగ్రంథాలయంలో నేడు జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ప్రజా వైద్యులు డాక్టర్ సునీత మాట్లాడుతూ, భారత తొలి మహిళా ప్రధానమంత్రి అయిన ఇందిరా గాంధీ 1917 నవంబర్ 19న జన్మించారని, ఆమెకు 'ప్రియదర్శిని' అనే బిరుదు లభించిందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ప్రేమలత మాట్లాడుతూ, ఇందిరా గాంధీ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి కీలక నాయకురాలని, మూడు పర్యాయాలు దేశ ప్రధానమంత్రిగా సేవలందించారని పేర్కొన్నారు. ఆమె 1984 అక్టోబర్ 31న మరణించారని స్మరించుకున్నారు. అదేవిధంగా గ్రంథాలయ అధికారి పి. ఇబ్రహీం మాట్లాడుతూ, గ్రంథాలయ వారోత్సవాల భాగంగా నిర్వహించిన వివిధ పోటీల ఫలితాలు 20వ తేదీన ప్రకటించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ జనార్థన్, నాగరత్నమ్మ, గ్రంథాలయ సిబ్బంది మరియు పాఠకులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కూటమి లక్ష్యం

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** రైతు సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వాల లక్ష్యమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. బుధవారం రైతులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా 21వ విడత నిధులు విడుదల చేశారన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రూ. 2 వేలు, వీరి ఖాతాల్లో జమ అవుతుందన్నారు. దేశ వ్యాప్తంగా 11 కోట్లకు పైగా రైతులు లబ్ధిపొందుతారన్నారు. అలాగే అన్నదాత సుఖిభవ కింద రూ. 5 వేలు రైతుల ఖాతాల్లో జమ అవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులనే వాడి, దేశ ఆర్థిక వ్యవస్థని పెంపోదించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఏఏ లు రెడ్డివాణి, శివరంజని, హెచ్ఏఏ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఆర్థిక భరోసా కల్పించడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ధ్యేయం

**పులివెందుల వ్యాప్తంగా 41,980 మంది రైతులకు 28.31 కోట్లు నిధులు జమ టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి**




**పులివెందుల మేజర్‌న్యూస్:** నియోజకవర్గ స్థాయి రైతుల సమావేశంలో పులివెందుల బుధవారం నాడు పులివెందుల పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ స్కిల్ ట్రైనింగ్ అకాడమీలో లో అన్నదాత సుఖీభవ మరియు పిఎం కిసాన్ రెండో విడత పులివెందుల నియోజకవర్గ స్థాయి లాంచింగ్ కార్యక్రమం సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి స్థానిక పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మరియు స్థానిక పులివెందుల మండల జడ్పిటిసి సభ్యురాలు లతా రెడ్డి మరియు పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్ మరియు నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా మండలాల మండల వ్యవసాయ అధికారులు రైతులు కార్యకర్తలు స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మా రెడ్డి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా ఏడు మండలాలకు సంబంధించి 41980 రైతులకు 28.31 కోట్ల రూపాయలు నిధులు అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ ద్వారా అర్హులైన రైతులందరికీ ఈ రోజు గౌరవ ప్రధానమంత్రి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ద్వారా నేరుగా వారి ఖాతాలో జమ చేస్తున్నారు రైతులను ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా ప్రస్తుత రబీ సీజన్ సంబంధించి పెట్టుబడి నిధిగా వారికి ఆర్థిక ఉపశమనం కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అదే విధముగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏడాది 20000 రూపాయలను మూడు దబాలుగా రైతుల ఖాతాలో జమ చేయడం వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం అదేవిధంగా వివిధ రకాల పథకాల ద్వారా అన్నదాతలకు మేలు చేసే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతన్న సేవలో ఎన్నో కార్యక్రమాలకు నాంది పలుకుతూ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 90% సబ్సిడీపై బిందు సేద్యము మరియు సబ్సిడీపై నాణ్యమైన విత్తనాలు ఎరువులు అదేవిధంగా ఉద్యానవన శాఖ ద్వారా ప్యాక్ హౌస్, డ్రిప్ ఇరిగేషన్ అదేవిధంగా పాడి రైతులకు ఆక్వా రైతులకు మరిన్ని ప్రోత్సహాలు విద్యుత్ రాయితీ ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న ప్రేమ అభిమానం మరియు అన్నదాతలు ఆదుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ అదేవిధంగా రైతుల పెన్నిధి రైతుల పక్షపాతి అయిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రైతన్న సేవలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాల ద్వారా రైతులను ఆర్థికంగా ఆదుకుంటూ సకాలంలో ఎరువులు విత్తనాలు పంపిణీలో రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు నడిపించడంలో నాణ్యమైన ఆహార ఉత్పత్తులను పండించడంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటూ దేశంలోనే ఒక ఆదర్శమైన ముఖ్యమంత్రిగా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ వర్తించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఇంకా ఎవరికైనా రానట్లయితే వారు సంబంధిత రైతు సేవ కేంద్రం సిబ్బందికి తెలియజేసి ఈ సదా అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా రైతులను ఉద్దేశించి తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు చెన్నారెడ్డి, శివశంకర్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,రమేష్ ,ఓబులేష్,రాజు,అభిలాష్ మరియు టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రజా ప్రతినిధులు, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

## ముంపువాసుల సమస్యలు పరిష్కరించకుండా అక్రమ అరెస్టులా.. ?

### సీఎం చంద్రబాబు జిల్లా పర్యటనకు వచ్చే రోజున అరెస్ట్ చేయడం దారుణం

### సిపిఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు

**కొండాపురం మేజర్‌న్యూస్ :** కొన్ని లక్షల మందికి తాగు సాగు నీరు ఇవ్వటానికి మా యొక్క సర్వము అనగా భూములు ఇల్లు బంధాలు అనుబంధాలు కోల్పోయినము ఉపాధి లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము అటువంటి మాకు న్యాయం చేయకుండా సంవత్సరాల తరబడి మమ్ములను ఇబ్బంది పెడుతున్నారు గండికోట ప్రాజెక్టులో 22 గ్రామాలు ముంపునకు గురి అయితే ఏ ఒక్క గ్రామానికి కూడా పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదు ప్రతి ఒక్క గ్రామంలో అర్హులైన వారు ఉన్నారు వారికి ముంపు పరిహారం అందక దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు గత ప్రభుత్వం నియంత పాలనతో గండికోట ముంపు వాసులను రాత్రికి రాత్రే ప్రాజెక్టులో నీరు నింపి ఇల్లు ఖాళీ చేయించడం జరిగింది పూర్తిస్థాయిలో పునరావాసం కల్పించలేదు తమ ప్రభుత్వం ఎన్నికల్లో వాగ్దానం ఇచ్చిన విధంగా నూరు రోజులలోనే గండికోట ముంపు వాసుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పియున్నారు కానీ 18 నెలలు గడుస్తున్నా కూడా ఇప్పటివరకు ఏ ఒక్క గ్రామానికి కూడా పునరావాసం కల్పించలేదు పునరావాసం కల్పించిన పునరావాస కాలనీలలో ఎటువంటి మౌలిక వసతులు కల్పించలేదు వెంటనే పునరావాస కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలని 14గ్రామాల ముంపు వాసులకు ఇవ్వవలసిన 3లక్షల 25వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని,కొండాపురం గ్రామంలో 547మంది ఉంటే వారికి సంబంధించి గత ఏడు సంవత్సరాల నుంచి ఇదిగో అదిగో అని ఆశలు కల్పించి ఇబ్బంది పెడుతున్నారు, పునరావాసం వస్తుంది అని ఎదురు చూసి చూసి ఎంతోమంది చనిపోవడం జరిగింది కొండాపురం లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు ముంపునకు గురి ఐనవి, కానీ ఒక్క నూతన కార్యాలయం నిర్మించలేదు ముఖ్యంగా జిల్లా పరిషత్ హై స్కూల్ నిర్మించక విద్యార్థులు చాల ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ముంపు వాసులకు న్యాయం చేస్తారని లేకుంటే కొండాపురం నూతన బైపాస్ నందు ధర్నా చేపడతామని అని ప్రభుత్వాన్ని అడిగినందుకు అక్రమంగా ఈరోజు ఉదయాన్నే అరెస్ట్ చేయడం చాల దారుణం గండికోట ప్రాజెక్ట్ ముంపువాసుల సమస్యలు తీర్చండి. ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న వారిని ఉపాధి



చూపించండి వారికి న్యాయం చేయండి అప్పుడు మేము ధర్నాలు, రాస్తారోకోలు చేయం. న్యాయం జరిగే వరకు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు చేస్తూనే ఉంటాం. ఈ అక్రమ అరెస్టులు మమ్ములను ఆపలేవవన్నారు.

# పీఎం కిసాన్ నిధుల విడుదల : 18 కోట్లు పైగా రైతులకు లబ్ధి

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉన్న అర్హులైన రైతు కుటుంబా లకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ విడుదల బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విడుదల చేసారని జైకిసాన్ రైతు సలహాదారు భూమిరెడ్డి సుదర్శన్ రెడ్డి, కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు లు తెలిపారు .బుధవారం మండల కేంద్ర కేంద్రమైన దువ్వూరు, చిన్నసింగనపల్లె గ్రామాలలో ప్యారాధిప్ పాస్పెట్ లిమిటెడ్, కొరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారు ఏర్పాటు చేసిన సమావేశం లలో ఈ సందర్భంగా రమణారెడ్డి, సుదర్శన్ రెడ్డి లు మాట్లాడుతూ పిఎం కిసాన్ నిధులును21వ విడత కింద ప్రతి అర్హులైన రైతు కుటుంబానికి రూ. 2,000 చొప్పున నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయబడతాయని వారు తెలిపారు. దేశవ్యా ప్తంగా భారీ స్థాయిలో లబ్ధి ఈ విడతతో దేశంలోని 18 వేలకోట్లకు పైగా రైతు కుటుంబాలు లబ్ధిపొందనున్నాయనీ, పీఎం కిసాన్ యోజన ప్రారంభం నుండి ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో రూ.3.70 లక్షల కోట్లకుపైగా నిధులు నేరుగా జమ చేయబడ్డాయన్నారు రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడమే ప్రధానమంత్రి ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీలర్లు పల్లె నాగిరెడ్డి, కంపెనీ ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు






## విద్యుత్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**తొండూరు మేజర్‌న్యూస్ :** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రతేక విద్యుత్ అదాలత్ ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ ఏఈ వి. బాల సంజీవులు తొండూర్ మరియు జయ సుధాకర్ రెడ్డి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఒక ప్రకటన లో తెలిపారు. 21.11.2025 వ తేదీన స్థానిక డివిజనఆఫీస్ కాంపౌండ్. మునిసిపల్ ఆఫీస్ ఎదురుగా. అంబకపల్లి. రోడ్ పులివెందుల నందు. లింగాల, తొండూరు, సింహాద్రిపురం, వేముల, వేంపల్లి, చక్రాయపేట, మండలాలకు చెందిన వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జాతీయ స్థాయి టైక్వాండో ఛాంపియన్‌షిప్‌కు తస్లీమ్ ఎంపిక



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని బరేలి పట్టణంలో ఈ నెల 21, 22, 23 తేదీలలో జరుగనున్న జాతీయ స్థాయి టైక్వాండో ఛాంపియన్‌షిప్‌కు పోరుమామిళ్ల గ్రామానికి చెందిన షేక్ తస్లీమ్ ఎంపిక కావడం కడప జిల్లాకు గర్వకారణమని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు. చిన్న వయసులోనే క్రమశిక్షణ, పట్టుదల, శ్రమతో నిరంతరం సాధన కొనసాగిస్తున్న తస్లీమ్, విభిన్న స్థాయి పోటీల్లో రాణిస్తూ జాతీయ స్థాయి ఎంపిక వరకు చేరుకోవడం ఎంతో ప్రశంసనీయం. ఆమె ప్రదర్శన జిల్లాలోని యువతీ క్రీడాకారిణులకు ఒక మంచి ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కడప జిల్లా టైక్వాండో ప్రెసిడెంట్ శివ శంకర్ రెడ్డి, జిల్లా సెక్రటరీ నాయబ్ రసూల్ , సీనియర్ క్రీడాకారులు నరసింహ, ఉస్మాన్, ఆంజనేయులు పాల్గొని ఆమెను అభినందించారు. జాతీయ వేదికపై అద్భుతంగా రాణించి కడప జిల్లాకు మరింత ఖ్యాతి తెచ్చిపెట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నేడు శ్రీ దుర్గా సమేత మల్లేశ్వర స్వామికి ఏకాదశ రుద్రాభిషేకం

### కలశాల తో ప్రత్యేక అద్భుతంగా అభిషేకం



**గోపవరం మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణములోపోలీస్ స్టేషన్ సబ్ జైల్ ఆవరణంలో వెలసియున్న శ్రీ దుర్గా సమేత మల్లేశ్వర స్వామి వారి సన్నిధానములో గురువారం కార్తీకమాసం అమావాస్య సందర్భంగా బ్రహ్మ సూత్ర శ్రీ మల్లేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో సూర్యోదయ పూర్వం తెల్లవారుజామున 05-00 గం!! నుండి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం మరియు 108 కలశాల తో ప్రత్యేక అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు దర్శి సుబ్బరాజా ,వడ్లపూడి నాగభూషణం, పబ్బతిచంద్రశేఖర్ ఊరి బిండి అశోక రెడ్డి ,మనోహర్ రెడ్డి తదితర సభ్యులు తెలిపారు. అభిషేక కార్యక్రమాన్ని అద్భుతంగా జరుగును తదుపరి స్వామి వారినిప్రత్యేక అలంకరణ లో భక్తులకు దర్శన భాగ్యం కలుగునని వారు తెలిపారు. కావున భక్తులు సతీసమేదంగా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాల్గొందురని వారు తెలిపారు.

## ఉక్కు పరిశ్రమపై ఇచ్చిన హామీ ఎక్కడ సీఎం సార్



**గోపవరం మేజర్‌న్యూస్ :** ఉక్కు పరిశ్రమపై ఇచ్చిన హామీ ఎక్కడ సీఎం సార్ అని ఏ ఐ ఎస్ ఎజిల్లా కన్వీనర్ బి, అనిల్ డిమాండ్ చేశారు. నేడు కడప జిల్లా కమలాపురంలోని పెండ్లి మర్రిలో అన్నదాత సుఖిబవ 2 వ విడత రచ్చ బండ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడు గారు మహానాడు ను కడప జిల్లా ప్రజలు. సక్సెస్. చేసారు. అన్నారు. కానీ ఆ వేదికగా పది రోజుల్లో ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభిస్తామని మీరు ఇచ్చిన ఉక్కు పరిశ్రమ హామీ ఏమైంది అని అఖిల భారత విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ అనిల్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. . కడప జిల్లాలోని చదువు పూర్తయినవిద్యార్థులు కు ఉద్యోగ అవకాశాలు లేక 10 వేలు 15 వేల జీతానికి ఇతర రాష్ట్రాలల్లో పనిచేస్తున్నారు అని కడప లో ఉక్కు పరిశ్రమ నిర్మాణం అయితేనే. నిరుద్యోగుల కు ఉద్యోగ అవకాశాలు వస్తాయని. చాలా మంది కువైట్ గల్ఫ్ వంటి దేశాలకు వెళ్లి బానిసలుగా బతుకుతున్నారని అన్నారు. ముఖ్యమంతి గారు ఉక్కు పరిశ్రమపై అసలు మాట్లాడక పోవడం బాధకారం అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఉక్కుపరిశ్రమపై స్పందించి వెంటనే పనులు చేపట్టాలని ఆయన కోరారు.

## రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్‌గా చలసాని అజయ్ కుమార్‌ను గెలిపించుకుందాం

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ఐఏయల్ 2026లో జరిగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా బుధవారం మైదుకూరు బార్ అసోసియేషన్ లో ఐఏయల్ మరియు మైదుకూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలసాని అజయ్ కుమార్ తో గెట్ టుగెదర్ కార్యక్రమంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎడిజే ఇస్మాయిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చలసాని అజయ్ కుమార్ న్యాయవాదులను కలిసి తనకు మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సోమేశుల శివప్రసాద్, సెక్రటరీ ఏ.వి. శివరామ్, జాయింట్ సెక్రటరీ కృష్ణమూర్తి, సీనియర్ న్యాయవాదులు ఆర్. శ్రీనివాసులు, మూలే నాగిరెడ్డి, కే.జే భాస్కర్ రెడ్డి, జె. రవిశేఖర్, కామనూరు శ్రీనివాసులు, జెకే చారి, బాల వెంకటయ్య, పీ.వీ. నారాయణరెడ్డి, పట్టాభి , సీ.సీ. పుల్లయ్య, మునిరత్నం, ఏ.వి. రమణ, రామయ్య, కొట్టే జయరామ్, షేక్. కరిముల్లా, బాబయ్య, దేవేంద్ర, బి. శ్రీనివాసులు, రేవతి, వీరాంజనేయులు, వహాబ్ తదితరులు మరియు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ నాయకులు మరియు స్థానిక న్యాయవాదులు పాల్గొని అజయ్ కుమార్ ను మరియు రిటైర్డ్ ఏ. డి జె ఇస్మాయిల్ ను స్వాగతించి ఘనంగా సత్కరించారు.



## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో శ్రీ షిరిడి సాయి విద్యార్థుల ప్రతిభ

### 4 గోల్డ్ మెడల్స్ - జాతీయస్థాయి పోటీలకు ఎంపిక - విన్ తైక్వాండో స్పోర్ట్స్ అకాడమీ కోచ్ మారుగాని సుధీర్ కుమార్

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16,17 వ తేదీలలో కాకినాడలోని సూర్య కళామందిర్ లో జరిగిన 39వ సబ్ జూనియర్ 8వ క్యాడెట్, 41వ సీనియర్ విభాగాలలో రాష్ట్రస్థాయిలో టైక్వాండో పోటీలు జరిగాయి. ఈ పోటీలలో భాగంగా వైయస్ఆర్ కడప జిల్లా తరఫున పోటీపడిన దువ్వూరు విద్యార్థులు ప్రతిభ కనబరచి నాలుగు గోల్డ్ మెడల్స్ మరియు ఒక బ్రాంజ్ మెడల్స్ సాధించారని విన్ తైక్వాండో స్పోర్ట్స్ అకాడమీ కోచ్ మరియు మాస్టర్ మారుగాని సుధీర్ కుమార్ తెలిపారు. ఈ పోటీలలో భాగంగా దువ్వూరులోని శ్రీ షిరిడి సాయి హై స్కూల్ విద్యార్థులైన సబ్ జూనియర్ విభాగంలో కే సంజీవ లహరి, నాగ శ్రీ చరణ్, క్యాడెట్ విభాగంలో పి రామ హేమంత్ కుమార్ లు గోల్డ్ మెడల్ సాధించారు. సీనియర్స్ విభాగంలో ఎం. సుధీర్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించాడు. వి నవీన్ కుమార్ బ్రోంజ్ మెడల్ సాధించారు. మీరందరూ డిసెంబర్ నెలలో జరిగే జాతీయస్థాయి టైక్వాండ పోటీలలో పాల్గొంటారని మాస్టర్ సుధీర్ కుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించి జిల్లా మరియు రాష్ట్రాల పేరు నిలబడతామని క్రీడాకారులు ధీమా వ్యక్తం చేశారు. క్రీడాకారుల విజయం పట్ల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.



## మురుగు కాలువలు శుభ్రంగా ఉంచండి : నగరపాలక వైద్యాధికారి సాధా గిరి రమేష్

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని అన్ని డివిజన్లో మురుగు కాలువలు ఎప్పటికప్పుడు నీరు నిలవ లేకుండా చెత్త చెదారం తొలగించాలని నగరపాలక సంస్థ ప్రజా వైద్యాధికారి సాధా గిరి రమేష్ సంబంధిత శానిటేషన్ ఇన్స్పెక్టర్లకు తెలిపారు. బుధవారం కడప నగరంలోని 28 వ డివిజన్ కృష్ణ సర్కిల్, మేకల దొడ్డి, ఆకులు వీధి, దేవుని కడప రోడ్డు ప్రాంతాలలో పర్యటించి పారిశుద్ధ్య కార్మికులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా క్లాప్ ఆటోలు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. పలు సమస్యలపై ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని వారికి తెలిపారు. డివిజన్లో ఏదైనా జఠలమైన సమస్య ఉన్నట్లయితే ప్రజా వైద్యాధికారి కి, కమిషనర్ దృష్టికి తీసుకురావాలని కోరారు. రోడ్ల పై డంపింగ్ పాయింట్ల వద్ద చెత్త నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు.




దోమలు ఉత్పత్తి కాకుండా ఉండేందుకు ప్రతిరోజు పగటిపూట మోరీల మధ్యలో పాగింగ్ చేయాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్, లు సెక్రటరీలు, సంబంధిత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలకు విద్య నేర్పిస్తున్న ఉపాధ్యాయులను చదువుకోమనటం సబబేనా

### జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి గోశెట్టి రాం మోహన్

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్న ఉపాధ్యాయులను టెట్ పరీక్ష పేరుతో చదువుకోమనటము సబబేనానని ఎస్టియు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి గోశేట్టి రామ్మోహన్ అన్నారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మైదుకూరు మండల అధ్యక్షులు గోవిందిన్నె కిరణ్ కుమార్ ఆద్వర్యంలో బుధవారం స్థానిక ఎమ్మార్సీ ఆవరణంలో మండల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ఎస్టియు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి గోశెట్టి రామమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం రామమోహన్ మాట్లాడుతూ విద్యార్థులకు బడిలో పాఠాలు చెప్పాలా,లేక టెట్ పరీక్షకు ప్రిపేర్ కావాలా అని, 25 మరియు 30 సంవత్సరాల వయస్సు గల ఉపాధ్యాయులు మానసిక ఆందోళనకు గురి అవుతున్నారని,సీనియర్ ఉపాద్యాయులను టెట్ రాయమనడం ఎంతవరకు సమంజసమని ,50 సంవత్సరాల వయస్సు నిండిన ఉపాధ్యాయులను వారు బోధించే సబ్జెక్టు కాకుండా ఇతర సబ్జెక్టుల సిలబస్ తో కూడిన టెట్ పరీక్ష రాయమనడం విడ్డూరంగా ఉందని తెలిపారు. టీచర్స్ తరపున విద్యా హక్కుచట్టం- 2009ని సవరించి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా కార్యదర్శి జి.చంద్ర శేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర రాజు, రీజియన్ కన్వీనర్ రమణయ్య ,మండల ప్రధాన కార్యదర్శి ఇ.ఈశ్వరయ్య, ఆర్థిక కార్యదర్శి నరసింహా రాజు సీనియర్ నాయకులు బి కే సురేష్, అబిడ్ ఆలీ,మీరు సాబ్, నాగరాజు కుమార్ నారాయణ ప్రసాద్ రామతీర్థప్రసాద్, మధుసూదన్ రాజు, ,టి. విజయుడు, సూర్యబాబు, హాజ్రత్ రెడ్డి, మనోహర్, గురు ప్రతాప్ రెడ్డి, చెన్న కేశవ్ ప్రసాద్ ,జయరాం తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా 6వ రోజు మైదుకూరు శాఖా గ్రంథాలయ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు మొట్టమొదటి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాభవాని మాట్లాడుతూ ఇందిరాగాంధీ ఉత్తరప్రదేశ్ లోని అలహాబాద్ నగరంలో జవహర్ లాల్ నెహ్రూ శ్రీమతి కమలా నెహ్రూ గార్ల కు 1917వ సంవత్సరంలో జన్మించారని ఆమె భారత దేశము మొట్టమొదటి ఏకైక మహిళా ప్రధానిగా పనిచేశారన్నారు. సిక్కు ఉద్యమాల కారణంగా ఇందిరాగాంధీని 1984 సంవత్సరంలో చంపబడ్డారని తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాముడు మరియు మహిళ ఉపాధ్యాయులు మరియు గ్రంథాలయ అధికారి మనోహర్ పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన



**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రాంగణంలో మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, అభిలాష్ నేత్ర వైద్యశాల వైద్యులచే ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వ హించబడింది. కార్యక్రమానికి కమలాపురం మున్సిపల్ కమిషనర్ బి. ప్రహ్లాద, డాక్టర్ అభిలాష్, స్కూల్ కరస్పాండెంట్ రామసుబ్బారెడ్డి, ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ, కమలాపురంలో ఈ విధంగా ప్రజల కోసం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఈ శిబిరానికి 200 మందికి పైగా ప్రజలు హాజరయ్యారని తెలిపారు. డాక్టర్ సూచనల మేరకు మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ తరఫున అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగిందని .త్వరలో ప్రయోజనదారులకు ఉచిత కంటి అద్దాలు అందజేయడంతో పాటు, అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు కూడా పూర్తిగా ఉచితంగా చేయించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజులా, సుబ్బరాయుడు, శ్రీకాంత్ రెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు. శిబిరంలో మొత్తం 200 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించబడినట్లు నిర్వాహకులు వెల్లడించారు.

## ప్రజాస్వామ్యంతో ముందడుగు వేసిన గ్రామసభ




**తొండూరు మేజర్‌న్యూస్ :** ఊడవగండ్ల గ్రామంలో నిర్వహించిన స్వామిత్వ పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి ప్రత్యేక గ్రామసభ గ్రామానికి కొత్త ఊపునిచ్చింది. గ్రామ సర్పంచ్ దాసరి ప్రతిమా ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో, విస్తృత ప్రజాస్పందన కనిపించింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వైఎస్సార్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ, "గ్రామాభివృద్ధి కోసం మా పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుంది. గ్రామంలో ఎదురయ్యే సమస్యలకు తక్షణమే స్పందిస్తాననీ, ప్రజావసరాల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటాననీ" హామీ ఇచ్చారు. గ్రామస్తులు కూడా తమ సమస్యలు, అభిప్రాయాలను ప్రజా ప్రతినిధుల సమక్షంలో ధైర్యంగా వెల్లడించారు. రహదారుల అభివృద్ధి, త్రాగునీటి లోటు, విద్యా సదుపాయాల మెరుగుదల వంటి ముఖ్యాంశాలు గ్రామసభలో చర్చకు వచ్చి, కార్యక్రమానికి ప్రత్యేక ఉత్సాహం తీసుకొచ్చాయి. నిర్వాహకులు మాట్లాడుతూ, ఇటువంటి స్వామిత్వ పంచాయతీ రాజ్ గ్రామసభలు భవిష్యత్తులో గ్రామాభివృద్ధికి మార్గదర్శకాలు అవుతాయని, ఊడవగండ్ల ప్రజల ఆశయాలను నెరవేర్చే దీపస్తంభాలుగా నిలుస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు అధికారులు. పాల్గొన్నారు.

# కార్తీక వనభోజనంలో జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు

**లింగాల మేజర్‌న్యూస్:-** లింగాల మండలంలోని బోనాల గ్రామములో బుధవారం కార్తీకమాస వనభోజనం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు వి. నారాయణమ్మ మరియు ఉపాధ్యాయ బృందం క్షేత్ర పర్యటనకు తీసుకెళ్లడం జరిగింది. క్షేత్ర పర్యటనలో భాగంగా పిల్లలకు రకరకాల రోడ్లు,తారు రోడ్డు, సిమెంట్ రోడ్డు,మట్టి రోడ్డు వాటిని ఎలా నిర్మిస్తారు,వాటి ప్రాధాన్యత ఏంటి, అలాగే రోడ్లు నిర్మించేటప్పుడు ఒంపు మార్గంలో వెళ్లేటప్పుడు ఏటా వాలుగా ఎందుకు నిర్మిస్తారు. దాని ప్రయోజనం పిల్లలకు ప్రత్యక్షంగా ఉపాధ్యాయులు, విద్యార్థులకు,వివరించారు. దారిలో గ్రామ సచివాలయం వద్ద సచివాలయం ద్వారా గ్రామ ప్రజలకు అందే సేవలు అంతేకాకుండా హెల్త్ సెంటర్ మరియు రైతు భరోసా కేంద్ర యొక్క ప్రాధాన్యతను వారికి స్పష్టంగా వివరించారు. వాటితో మనకు కలిగే ఉపయోగపడే విధానాలు పూర్తిగా వివరించారు. తర్వాత గ్రామం నుండి చిన్నబావి. శివాలయం,వద్దకు వెళ్లే దారిలో కలములు వాటి ప్రాధాన్యత అంతేకాకుండా ఆ కలాలు. నేడు ఎలా కళ విహీనంగా మారాయో నేడు సాంకేతిక నైపుణ్యం పెరిగిన తర్వాత వాటి ఉపయోగం బాగా తగ్గిపోయింది. తర్వాత ఆ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా హార్వెస్టింగ్ మిషన్లు వచ్చాయి. వాటితో నేరుగా ధాన్యము వస్తుంది కాబట్టి ఆ కలాలకు కల తగ్గిందని విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు. అలాగే తర్వాత పంట పొలాల్లో స్వయంగా మొక్కల్ని చూపిస్తూ వాటి పుష్పాలను వాటి పుష్ప





విన్యాసాన్ని విద్యార్థులకు వివరిస్తూ చెప్పడం జరిగిందన్నారు. వాటితోపాటు ఏకదల. ద్విదల, మొక్కలు,అదేవిధంగా తక్కువ నీటిని వినియోగించే పంటలు,భవిష్యత్తులో అలాంటి పంటలను ప్రోత్సహిస్తూ భవిష్యత్తు తరాలు నీటిని ఎలా సంరక్షించుకోవాలో తెలియజేశారు. మొక్కలు వాటి రకాలు వేరువ్యవస్థలు సోదాహరణంగా విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులను అనంతరం చిన్నబావి వద్దకు చేరుకుని అక్కడ "వన భోజనం"లో విద్యార్థినీ. విద్యార్థులు, ఉపాధ్యాయ బృందము మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది. అక్కడ వన భోజనానంతరం మనం ఆహారం తీసుకునే పద్ధతులు వాటి వలన మన శరీరంలో ఏర్పడే ఇబ్బందులు అలాంటి ఇబ్బందులు జరగకుండా ఉండాలంటే ఈ స్పీడ్ యుగంలో తినే సమయం పూర్తిగా తగ్గిపోయింది. అలా కాకుండా బాగా నోటితో నమిలి మింగడం ద్వారా మన ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చనే విషయాన్ని విద్యార్థులకు తెలియజేశారు. అలాగే మన శరీరానికి వచ్చిన చిన్న అనారోగ్య సమస్యలు జ్వరము, జలుబు ఏ విధంగా తగ్గించుకోవచ్చో ఉపాధ్యాయులు,విద్యార్థులకు,తెలియపరిచారు. అదే విధంగా మనము చర్మ వ్యాధులైతే గాగ్ ఫ్రూట్. అనే మొక్క ఆకు ద్వారా నయం చేసుకోవచ్చని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ముందుంటుంది : కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ భాష



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ భాష తెలిపారు. పట్టణంలోని 13వ వార్డు శ్రీరాముల పేటలో ప్రధాన కాలువకు వెళ్లే అప్రోచ్ కాలువలో వ్యర్థాలు సక్రమంగా తొలగించకపోవడంతో కాలువ దెబ్బతినడంతో మురికినీరు రోడ్డు మీదికి చేరి వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. నిలిచిపోయిన మురికినీరు దుర్వాసనతో పాటు వాహనాలు జారిపడే ప్రమాదం కూడా పెరిగింది. కాగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ భాష వెంటనే స్పందించారు. గతంలో మున్సిపల్ అధికారులు ఈ ప్రాంతంలో చేపట్టిన పనులు మధ్యలో నిలిచిపోవడం వల్లే సమస్య మళ్లీ తీవ్రరూపం దాల్చిందని ఆయన తెలిపారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అప్రోచ్ కాలువ మరమ్మత్తు పనులను తక్షణమే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం ప్రాంతాన్ని స్వయంగా సందర్శించి పరిస్థితిని పరిశీలించిన ఆయన సూచనలపై కమిషనర్ ఆదేశాలతో మున్సిపల్ సిబ్బంది మరమ్మత్తు పనులను పునః ప్రారంభించారు. మురికినీటి నిల్వ తొలగింపు మరియు కాలువ మరమ్మత్తు పనులు వేగంగా సాగుతున్నాయి. త్వరలో సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందన్న నమ్మకం స్థానికుల్లో వ్యక్తమవుతోంది. పేద ప్రజలు మరియు పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.

## రాష్ట్ర స్థాయి బ్యాట్మింటన్ పోటీల్లో దీప్తి విద్యార్థి రన్నరప్

### అభినందనలు తెలిపిన కళాశాల యాజమాన్యం



**పొద్దుటూరు, మేజర్‌న్యూస్:** 69వ ఎస్.జి.ఎఫ్ రాష్ట్ర స్థాయి బ్యాట్మింటస్ ఫోటీలలో స్థానిక జమ్మలమడుగు రోడ్డు లోని దీప్తి జూనియర్ కాలేజి విద్యార్థి రన్నరప్ గా నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ అట్లా సుదర్శన్ రెడ్డి తెలిపారు. విశాఖ జిల్లా పరవాడ లో ఈ నెల 15వ తేదీన జరిగిన 69వ ఎస్.జి.ఎఫ్ రాష్ట్ర స్థాయి బ్యాట్మింటన్ పోటీలలో రాష్ట్రం లోని 13 జిల్లాల నుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొనగా అందులో దీప్తే జూనియర్ కళాశాల విద్యార్థిని జింక. మునిగీతిక రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచారని, ఈ విద్యార్థిని సాధించిన విజయానికి బుధవారం కళాశాలలో ఆయనతో పాటు యాజమాన్యం బి. బాలసుబ్బారెడ్డి, ఎం. వి. సునీల్ బాబు, కె. శ్రీనివాసుల రెడ్డి, అభినందనలు తెలిపారు. ఇంకా భవిష్యత్ లో నేషనల్ అండ్ ఇంటర్నేషనల్ స్థాయికి ఎదగాలని అందుకు కావలసిన సహాయసహకారాలు అందిస్తామని వివరించారు.

## చర్చి ఆవరణలో పరిశుభ్రత పనులు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండలంలో ఎస్పీజీ, పరిశుద్ధ పేతురు పరిశుద్ధ పౌలు దేవాలయ 138 వార్షికోత్సవంను పురస్కరించుకొని డీనరీ చైర్మన్ రెవరెండ్ మద్దెల ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో చర్చి ప్రాంగణంలో పరిశుభ్రతలో భాగంగా చురుగ్గా పనులు చేస్తున్నారు. తిరునాళ్లకు వచ్చే భక్తులు వర్షం వస్తే తడవకుండా జర్మన్ టెంట్ వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పల్లవోలు కమలాకర్, పబ్బతి ప్రసన్న కారు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాల మంజూరుకు దరఖాస్తులు చేసుకోండి

### హౌసింగ్ ఏఈ ప్రతాప్ రెడ్డి



**ముద్దనూరు మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన పథకం కింద గృహాలను నిర్మించుకోవాలనే వారు, గృహ నిర్మాణాల మంజూరుకై దరఖాస్తులు చేసుకోవాలని ముద్దనూరు హౌసింగ్ ఏఈ ప్రతాప్ రెడ్డి తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఈ దరఖాస్తులను అందజేయాలని తెలిపారు. ఆయా సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పరిశీలన అనంతరం గృహాల మంజూరుకై సిఫారసు చేయడం జరుగుతుందన్నారు. గృహాలను నిర్మించుకోవాలనుకునే ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని గృహ నిర్మాణాల మంజూరుకై దరఖాస్తు చేసుకోవాలని వివరించారు.

# రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం

### అన్నదాత సుఖీభవ - పియం కిసాన్ రెండవ పంపిణీలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం అని ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం అన్నదాత సుఖీభవ - పి యం కిసాన్ 2025-26 రెండవ విడత పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం నందు 10,326 మంది లబ్ధిదారులకు 7 కోట్ల 2 లక్షల రూపాయలు జమ కావడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా డిసిఓ, ప్రొద్దుటూరు మండల ప్రత్యేక అధికారి వెంకట సుబ్బయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర్ రెడ్డి, ఏడి అనిత, ప్రొద్దుటూరు మార్కెట్ కమిటీ చైర్మన్ వద్ది సురేఖ, చెన్నంరాజుపల్లె సొసైటీ అధ్యక్షులు పల్లేటి చంద్రశేఖర్ రెడ్డి, లింగాపురం ఏజీఆర్ బ్యాంకు చైర్మన్ సిద్ధారెడ్డి నాగముని రెడ్డి, టంగుటూరు సొసైటీ అధ్యక్షులు భాష, తహసీల్దార్ గంగయ్య, ఎంపిడీఓ సూర్యనారాయణ రెడ్డి, ఏఓ వరహరి, నాయకులు కొర్రపాడు సుధాకర్ రెడ్డి, వద్ది బాలుడు, వెలవలి ప్రతాప్ రెడ్డి, చెన్నమరాజుపల్లె వెంకట సుబ్బయ్య, తాల్లమాపురం మల్లిఖార్జున, రాజుపాలెం కృష్ణా రెడ్డి, చిన్నయ్యరెడ్డి, కొట్టాల జగన్, వెంకట్రామి రెడ్డి, చిన్నశెట్టిపల్లె చంద్ర, బొజ్జవారిపల్లె లక్ష్మయ్య, ధనిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, పొట్టిపాడు ప్రతాప్, సీతంపల్లె చంద్ర, కులూరు శ్రీను, బోనం గురివి రెడ్డి, ఇస్మాయిల్, బంకొల్లపల్లె రామమోహన్ రెడ్డి, వెలవలి మౌలాలి, రాజేష్, శిఖామణి, ప్రొద్దుటూరు నియోజకవర్గ రైతు సోదరులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ ఫౌండేషన్ సౌజన్యంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత అద్దాల పంపిణీ




**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని మారుమూల ప్రాంతంలో కంటి చూపు మందగించిన సుమారు 140 మందికి వైద్య పరీక్షలు స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పరీక్షలు ఏర్పాటు చేసినట్లు పుష్పగిరి కంటి ఆసుపత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి. అమర్నాథరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం కు ముందు రెండు రోజులు ఆటో ద్వారా ప్రజలకు తెలియపరిచామన్నారు. ఈ రెండు రోజులలో సుమారు 140 మందిని గుర్తించామని, అందులో 60 మందికి సుక్కలాలు ఉన్నాయని, ఐదు మందికి మెల్లకన్ను ఉన్నది అని, పదిమందికి నరాల బలహీనత అని , వారు తెలిపారు. అనంతరం ఒక 25 మందికి ఉచిత అద్దాలను పంపిణీ చేశారు. 30 మందికి పుష్పగిరి కంటి ఆసుపత్రికి ఉచిత బస్సును ఏర్పాటు చేసి రెండు రోజులు వారికి కావలసిన భోజన సదుపాయాలు వసతిని వారే ఏర్పాటు చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని కంటి చూపు లేని వారు సద్వినియోగం చేసుకోవాలని ప్రతి నెల రెండవ వారంలో క్యాంపైను ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫ్తాలిక్ డాక్టర్ పి. సునీల్, మరియు సహాయకులుగా జస్వంత్, కావ్య, వైష్ణవి, పాల్గొన్నారు.

## చంద్రబాబు టిడిపి యువనాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి ఘన ఆహ్వానం



**కమలాపురం మేజర్‌న్యూస్:** రైతులతో ముఖాముఖి అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రిలో బుధవారం పర్యటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎల్లటూరు గ్రామంలో ప్రజలు ఉత్సాహభరిత స్వాగతం పలికారు, ఎలిఫడ్ సమీపంలో కమలాపురం టిడిపి యువ నాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి ప్రత్యేకంగా స్వాగతం అందించారు, అనంతరం పెండ్లిమర్రిలో మండల పరిధిలో తిరిగి రైతులతో ముచ్చటించి వారి పరిస్థితిలో తెలుసుకున్నారు, అన్నదాత సుఖీభవ పిఎం కిషన్ నిధుల విడుదల అనంతరం తిరిగి బయలుదేరారు..

# ఆకాశమే హద్దుగా అభివృద్ధి చేస్తాం.. చేయూత ఇవ్వండి..

### రచ్చబండ కార్యక్రమంలో రైతులతో సీ.ఎం. చంద్రబాబు





**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** పెండ్లిమర్రి మండలం చెర్లోపల్లి పంచాయతీలో ఏర్పాటుచేసిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండవ విడత అన్నదాత సుఖీభవ నిధులు రైతులకు ప్రోత్సాహ కంగా వారి ఖాతాల్లోకి నిధులు జమ చేశారు. ఈ సందర్భంగా ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగాన్ని రైతులతో పాటు ముఖ్యమంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కే. అచ్చం నాయుడు తిలకించారు. రాష్ట్రంలోని అర్హులైన రైతులకు రూ.20 వేల చొప్పున అన్నదాత సుఖీభవ పథకం కింద ఆర్థిక సహాయం చేయుటకు నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం మొదటి విడతలో ఈ ఏడాది ఆగస్టు 2న రూ.7 వేలు చొప్పున రూ. 3,174 కోట్లు అన్నదాతల ఖాతాలకు జమ చేయడం విశేషం. రెండో విడతగా 7000 చొప్పున 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయటం జరిగిందని మొత్తం మీద రెండు విడతల్లో రూ. 14 వేలను రైతుల ఖాతాలకు జమ చేయడం జరిగిందని కేవలం నాలుగు నెలల కాలంలోనే 63,09,44 కోట్ల మేర అన్నదాతలకు ఆర్థిక ప్రయోజనం ప్రభుత్వం కల్పించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. చివరగా రైతులతో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని క్రిమిసంహారక మందులను తగ్గించాలని, ప్రకృతి వ్యవసాయం భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో నిలిచిందని ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మారాలంటే ప్రతి వ్యక్తి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే ఆయన మండలంలోని వెల్లటూరు గ్రామంలో మన గ్రోమోర్ కేంద్రాన్ని కమలాపురం శాసనసభ్యులు కృష్ణ చైతన్య రెడ్డితో కలిసి పరిశీలించారు. అలాగే రైతులకు చెందిన వ్యవసాయ క్షేత్రాలను ట్రాక్టర్ ద్వారా వెళ్లి పరిశీలించారు. కార్యక్రమంలో చివరిగా కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.






# అన్నదాతలకు బాసటగా నిలిచేది కూటమి ప్రభుత్వం..!

### రైతన్నలకు 34 వేల 148 లబ్ధిదారులకు 23 కోట్ల 25 లక్షల నిధులు పంపిణీ..

### మాజీ ఎమ్మెల్యే కె.విజయమ్మ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ రితీష్ రెడ్డి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న






**గోపవరం, మేజర్‌న్యూస్:** అన్నదాతలకు బాసటగా నిలిచేది చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంఅని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ రితీష్ రెడ్డి సంయుక్తంగా తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా, రైతన్నలకు బాసటగా నిలిచే "కిసాన్ సమ్మాన్ నిధి-అన్నదాత సుఖీభవ" రెండో విడత నిధుల కార్యక్రమంలో భాగంగా బుధవారం గోపవరం మండలం పెద్ద గోపవరం గ్రామంలోని బొమ్మిడాల సుబ్బరాయుడు గారి పొలంలో దాల్ మిల్లు వద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు కె.విజయమ్మ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ రితీష్ రెడ్డి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతన్నల కష్టం విలువ తెలిసిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని వారు రైతుల ఉద్దేశించి మాట్లాడారు. రైతులకు తను పండించే పంటల సైతం చేదోడువాదోడుగా ఉండేందుకు వారి ఖర్చుల అవసరాల నిమిత్తమై రాష్ట్ర కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన "కిసాన్ సమ్మాన్ నిధి - అన్నదాత సుఖీభవ" కార్యక్రమం వారికి ఒక వరం లాంటిదని వారన్నారు. కిసాన్ సమ్మాన్ నిధి - అన్నదాత సుఖీభవ రెండో విడతలో కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కమలాపురం నియోజకవర్గంలో రైతన్నలకు అన్నదాత సుఖీభవ పథకం రెండవ విడతగా రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో సొమ్మును మొత్తం 7 వేలు జమ రైతుల ఖాతాల్లో నిధుల విడుదల మాత్రమే కాకుండాముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగంలో ఆలోచనలు వివరించేలా కార్యక్రమాన్ని రూపొందించారని. అగ్రిటెక్, డిమాండ్ ఉన్న పంటల సాగు, మార్కెటింగ్ సౌకర్యం పెంపు, పకృతి సేద్యం, భూసార పరీక్షలు, పంట ఉత్పత్తులకు ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా అధిక ధర వచ్చేలా చేయడం వంటి అంశాలపై రైతాంగానికి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టారన్నారు. బద్వేల్ నియోజకవర్గ పరిధిలో రైతన్నలకు 34 వేల 148 లబ్ధిదారులకు 23 కోట్ల 25 లక్షల నిధులు అన్నదాతలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు నియోజకవర్గంలోని అన్నదాతలు టిడిపి కార్యకర్తలు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA
కడప జిల్లా
గురువారం
20 నవంబర్ 2025

# రైతుల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

## రితీష్‌రెడ్డి యువసేన నాయకులు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా బుధవారం అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఖాతాల్లో 7వేలు జమ కావడంతో రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని రితీష్ రెడ్డి యువసేన నాయకులు ఆ ది బోయిన మనోజ్ కుమార్ యాదవ్ గోడి వినోద్ కుమార్ రెడ్డి పోకల. వెంగళ రాయుడు ప్రవీణ్ పి హేమంత్ రెడ్డి పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా బుధవారం గోపవరం మండలంలోని పెద్ద గోపవరంలో టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో రైతుల ఖాతాలోకి జమ చేసేందుకు చెక్కును రిలీజ్ చేశారు. బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా రితీష్ రెడ్డి ముందుకు అడుగులు వేస్తున్నారని ఆయన అన్నారు.. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు తెలిపారు మరెన్నో చేస్తూ నియోజవర్గంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి తోడ్పడాతరని రితీష్‌రెడ్డి యువసేన నాయకులు తెలిపారు.

# ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఎస్పీ



కడప క్రైమ్ మేజర్‌న్యూస్: అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండో విడత నిధుల విడుదల కార్యక్రమానికి కడప జిల్లా కమలాపురం నియోజక వర్గం పెండ్లిమర్రి మండల లో రైతులతో కలసి నిధుల విడుదల కార్యక్రమం లో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను పెండ్లిమర్రిలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ పూల బొకేతో స్వాగతం పలికారు.

## సహకార వారోత్సవాల సందర్భంగా టౌన్ బ్యాంక్‌లో సభ




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** 72వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా బుధవారం స్థానిక ప్రొద్దుటూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఆవరణలో బ్యాంకు ఛైర్మెన్ బొగ్గుల వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన సహకార సభ జరిగినది. ఈ సభా కార్యక్రమానికి విశిష్ఠ అతిథిగా జిల్లా సహకారశాఖాధికారి బి. వెంకట సుబ్బయ్య, ముఖ్య అతిథులుగా డివిజినల్ సహకార శాఖాధికారి వై.యస్.సి. సత్యానందం, జిల్లా సహకార ఆడిట్ అధికారి యం. బ్రహ్మానందరెడ్డి, కో-ఆపరేటివ్ ట్రైనింగ్ కళాశాల, ప్రొద్దుటూరు ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్ విచ్చేశారు. బ్యాంకు ఛైర్మెన్ బొగ్గుల వెంకట సుబ్బారెడ్డి బ్యాంకు అభివృద్ధికి కో-ఆపరేటివ్ అధికారులు, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, ఖాతాదారులు సంపూర్ణ సహకారంతోనే సాధ్యమైందని అన్నారు. బ్యాంకు సి.ఇ.ఓ. కె. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు ఆర్.బి.ఐ. నిబంధనల ప్రకారం నడుస్తూ లాభాలబాటలో పయనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రంలో బ్యాంకు ఛైర్మెన్ బొగ్గుల వెంకట సుబ్బారెడ్డి, వైస్ ఛైర్మెన్ బి. మహమ్మదౌస్, బ్యాంక్ డైరెక్టర్లు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొని 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.

# నెట్ సెట్ శిక్షణ ను సద్వినియోగం చేసుకోండి

## వై.వి.యూ.... ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్






**వై .వి .యు, పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** దేశవ్యాప్తంగా పరిశోధనలకు, అధ్యాపక వృత్తిలో ప్రవేశానికి నెట్, సెట్ అర్హత కీలకమని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. మోగి వేమన విశ్వవిద్యాలయం ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో యూజీసీ నెట్, ఏపీ సెట్, సీఎస్ఐఆర్ నెట్ శిక్షణ తరగతులను ఉపకులపతి బుధవారం ప్రారంభించారు నిపుణత కలిగిన అధ్యాపకులు పేపర్-1 పూర్తి సిలబస్ బోధిస్తారని, అలానే సందేహ నివృత్తి చేస్తారని తెలిపారు. నెట్, సెట్ పాస్ కావడం ద్వారా అధ్యాపక వృత్తికి అర్హత లభిస్తుందన్నారు. 60 నెలల పాటు నెలకు 40,000/ చొప్పున దాదాపుగా రూ. 24 లక్షలు మీకు లభిస్తాయన్నారు. ప్రఖ్యాత సంస్థల్లో పీహెచ్డీ ప్రవేశం పొందడానికి ప్రాధాన్యత లభిస్తుంది అన్నారు. దేశ విదేశాలలో అవకాశాలకు గొప్ప మార్గం అన్నారు. ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి విజయభారతి మాట్లాడుతూ వైస్ ఛాన్సర్ ఆలోచనలకు అంకురార్పణ ఇది అన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఆలోచించి తొలిసారిగా వైవీయూలో నెట్, సెట్ లకు శిక్షణ ఇస్తున్నామని, విద్యార్థులు, స్కాలర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య రఘునాథరెడ్డి, సహ ఆచార్యులు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ సతీష్ బాబు, ఆచారి ఎన్ ఈశ్వర్ రెడ్డి, డాక్టర్ జయంత్ కశ్యప్, విద్యార్థులు, స్కాలర్లు పాల్గొన్నారు.

# యుద్ధభూమిలో మహిళా శక్తిని చాటిన తేజోమూర్తి వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** యుద్ధభూమిలో మహిళా శక్తిని చాటిన తేజోమూర్తి వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి అని సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఈసి మెంబర్ డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి తెలిపారు. స్థానిక శ్రీరాములు పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రం లో బుధవారం సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి 196వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ బాల్యంలో మణికర్ణికగా పిలువబడిన ఝాన్సీ లక్ష్మీబాయికి బాల్యంలోనే ఝాన్సీ రాజైన గంగాధర రావుతో వివాహమైందని, అనతి కాలంలోనే భర్త మరణించగా, సంతానం లేని కారణంగా రాజ్యసంక్రమణ సిద్దాంతం పేరుతో ఆమె రాజ్యాన్ని ఆక్రమించాలని చూస్తున్న ఆంగ్లేయులపై ఎదురు తిరిగిందని వివరించారు. దత్తపుత్రని తన వెనుక కట్టుకొని బ్రిటిష్ సేనలతో యుద్ధం చేసిన వీరనారి అని కొనియాడారు. 1857 సిపాయిల తిరుగుబాటు లో కీలక పాత్ర పోషించిన ఝాన్సీ ఆంగ్లేయులతో పోరాడుతూ గ్వాలియర్ కోటలో వీరమరణం పొందారన్నారు. ఈ కార్యక్రమంలో అవార్డీ టీచర్స్ అసోసియేషన్ కార్యదర్శి కె.యల్.వి. రమణయ్య, భజరంగ్ దళ్ భాస్కర్ రెడ్డి, షేక్షావల్లి తదితరులు పాల్గొన్నారు.




# కుష్ఠు వ్యాధిని గుర్తించి సకాలంలో చికిత్స పొందితే నివారణ సాధ్యం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కుష్ఠు వ్యాధిని గుర్తించి చికిత్స పొందితే నివారణ సాధ్యమని ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గీత తెలిపారు. బుధవారం స్థానిక దేవాంగ పేటలో ఆమె జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17 వ తేది నుండి 30 వ తేది వరకు కుష్ఠు వ్యాధి గ్రస్తులను గుర్తించే కార్యక్రమంను పరిశీలించి కుష్ఠు వ్యాధి గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్ఠు ఒక సంక్రమణ వ్యాధి అయినప్పటికీ, ఇది భయపడాల్సిన వ్యాధి కాదు ముందుగానే గుర్తించి మందులు ప్రారంభిస్తే ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని, అలాగే ఇతరులకు వ్యాపించకుండా నివారించవచ్చునని, ఈ వ్యాధి లక్షణాలు ఎవనగా చర్మంపై స్పర్శ లేని మచ్చలు, మందమైన మెరిసే జిడ్డు గల చర్మం, చెవులపై, వీపుపై, నొప్పిలేని బోడిపెలు, కను బొమ్మలు మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, కాళ్ళు చేతులు తిమ్మిర్లు కలిగి వుండుట, అర చేతులు, అరి కాళ్లలో స్పర్శ కోల్పోవడం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించకపోవడం, చేతి కాలి వేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం పై అనుమానిత లక్షణాలు వుంటే మీ ఇంటి వద్దకు మా ఆరోగ్య సిబ్బంది సర్వే చేయడానికి వచ్చినపుడు చూపించాలని,ఈ వ్యాధి వుంది అని నిర్ధారణ అయితే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మల్టీ డ్రగ్ థెరపీ ఔషధాలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, చికిత్స ప్రారంభించిన వెంటనే రోగి నుండి వ్యాధి వ్యాప్తి దాదాపు పూర్తిగా ఆగిపోతుందని, ప్రజలు అపోహలను నమ్మకుండా, ఎలాంటి లక్షణాలు ఉన్నా వెంటనే వైద్యులను సంప్రదించాలని, నిర్ధారణ ఆలస్యం చేస్తే శరీర భాగాల్లో వికలాంగత వచ్చే అవకాశం ఉంటుందని, ఈ వ్యాధిని సమాజం దూరంగా నెట్టకుండా, బాధితులను సానుభూతితో సహకరించాలని వివరించారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారి డాక్టర్ ఆలీం దౌల, డిపియంఓ. శివ శంకరయ్య, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, హెచ్ఇఓ సుబ్బరాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.



# అంబకపల్లి శ్రీను స్వామి, చంద్రస్వామి శబరిమలకు పాదయాత్ర



**లింగాల మేజర్‌న్యూస్:-** లింగాల మండలంలోని అంబకపల్లి గురుస్వామి శ్రీనివాసులు రెడ్డి, మరియు కామసముద్రం చంద్రబాబు రెడ్డి స్వామి బుధవారం శబరిమల పాదయాత్రకై తెలంగాణ శ్రీ జోగులాంబ అమ్మవారి గుడి వద్ద నుండి పాదయాత్రకు ఇరుముడి కట్టి బయలుదేరుతున్న సందర్భంగా ఆ అయ్యప్ప స్వాములను పాదయాత్రకు సాగనంపేందుకు పులివెందుల ఇన్చార్జి వైఎస్ భాస్కర్ రెడ్డి, మరియు దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డి అలాగే పులివెందుల నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బండి,రాఘవరెడ్డి స్వామి, గంగాధర్ రెడ్డి స్వామి, వెంగళరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, దశతరామిరెడ్డి, తదితరులు, ఆ స్వాములను పాదయాత్రకు స్వాగనంపారు. శ్రీను స్వామికి, మరియు చంద్ర స్వామికి,ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు కలవకుండా ప్రయాణం సాఫీగా జరగాలని ఆ అయ్యప్ప స్వామి మరియు ఆ జోగులాంబ తల్లిని వేడుకొని పాదయాత్ర కొనసాగారు.



# సీఎం గారు ఉల్లి రైతుల నష్టపరిహారంపై ప్రకటన చేయండి

## వైసిపి రాష్ట్ర ఎస్ఈసి సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ డిమాండ్



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** గతంలో ఎన్నడూ లేనంతగా తీవ్రంగా నష్టపోయిన ఉల్లి రైతును ఆదుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం నాడు నష్టపరిహార ప్రకటన చేయాలని వైసీపీ రాష్ట్ర నిర్వహణ మండలి సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ డిమాండ్ చేశారు.కమలాపురంలో బుధవారం ఉదయం ఆయన మాట్లాడుతూ కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రి వీరపనాయన పల్లి కమలాపురం మండలాలలో లో ఉల్లి పంట భారీగా సాగు చేసి గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోయారన్నారుకర్నూలు జిల్లాలో మార్కెట్ యాడ నుంచి ఉల్లిని కొనుగోలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం కడప జిల్లా పైన దృష్టి కేంద్రీకరించకపోవడం దురదృష్టకరమన్నారు.కర్నూలు జిల్లాలో ఇచ్చిన విధంగా రైతులకు హెక్టర్ పొలానికి 50 వేల రూపాయల నష్టపరిహారం ఇస్తామని జిల్లా కలెక్టర్ పార్లమెంటు సభ్యుడు అవినాష్ రెడ్డి గారికి హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు అమ్మలకు నోచుకోకపోవడం దురదృష్టకరమన్నారు ఇంతవరకు అమలుకు నోచుకోకపోవడం దురదృష్టకరమన్నారు ఉల్లి పంటను సాగు చేసిన రైతులు పంటను నమ్ముకుని అధిక వడ్డీలకు అప్పులు చేసి సాగు చేసిన ఉల్లి పంట కి మొత్తం గిట్టుబాటు ధర లేక రైతాంగం మొత్తం ఎవరినిలి కదిలించి నా కన్నీట పర్యంతమవుతున్నారన్నారు ముఖ్యమంత్రి గారు కమలాపురం నియోజకవర్ కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండలానికి నేడు వస్తున్నందున జిల్లా అధికార యంత్రాంగం నాయకులు ముఖ్యమంత్రి దృష్టికి ఉల్లి రైతుల సమస్యలు తెచ్చి తగిన నష్ట పరిహారం అందేలా ముఖ్యమంత్రితో ప్రకటన చేపించాలని ఆయన కోరారు ..దయవంచి ముఖ్యమంత్రి లిదయవంచి ముఖ్యమంత్రికి ఈ మెసేజ్ చేరేంతవరకు ఫార్వర్డ్ చేయవలసిందిగా ఆయన కోరారు .

# గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా 6వ రోజు మైదుకూరు శాఖా గ్రంథాలయ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు మొట్టమొదటి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాభవాని మాట్లాడుతూ ఇందిరాగాంధీ ఉత్తరప్రదేశ్ లోని అలహాబాద్ నగరంలో జవహర్ లాల్ నెహ్రూ శ్రీమతి కమలా నెహ్రూ గార్ల కు 1917వ సంవత్సరంలో జన్మించారని ఆమె భారత దేశము మొట్టమొదటి ఏకైక మహిళా ప్రధానిగా పనిచేశారన్నారు.సిక్కు ఉద్యమాల కారణంగా ఇందిరాగాంధీని 1984 సంవత్సరంలో చంపబడ్డారని తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాముడు మరియు మహిళ ఉపాధ్యాయులు మరియు గ్రంథాలయ అధికారి మనోహర్ పాల్గొన్నారు.

# మామిళ్లపల్లె నరవ దళితులకు సిపిఐ అండగా ఉంటాం

## భూ కబ్జాదారులకు అండగా రెవిన్యూ కార్యాలయాన్ని అవినీతికి కేరాఫ్‌గా మార్చడం సిగ్గుచేటు

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ రెవిన్యూ అధికారులపై ఆగ్రహం



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం మారేళ్ళ పల్లె నరవ దళితులకు. కుత వేటు దూరములో ఉన్నటువంటి 2707/లో సుమారు 285 ఎకరాలు ప్రభుత్వ బంజరు భూమి ఉండగా ,, గత ప్రభుత్వంలో ఉన్నటువంటి వైసీపీ నాయకులు యదేచ్ఛగా రాత్రికి రాత్రి జెసిబిలు , డోజర్లు పెట్టి చదును చేసి, బొప్పాయి ,జామ, మామిడి తోటలు పండిస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులకు కనపడలేదా అని, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ( బికేఎంయు) కడప జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సిపిఐ – వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కబ్జా అయిన ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండలు పిండిని చేస్తూ మండల ప్రముఖ వైసీపీ నాయకులు వారి కి , రెవెన్యూ అధికారులను లోపరుచుకుని అధికార ఆర్థిక అండదండలతో, భూములు కొల్లగొట్టినప్పటికీ ఎందుకు రెవిన్యూ అధికారులు స్పందించడం లేదని తక్షణమే ఆ భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి , సివిల్ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని లేకుంటే సోమవారం నుండి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. మండలంలో ఇదేవిధంగా అన్ని గ్రామాల్లో కూడా భూ అక్రమంలో జరుగుతున్నాయని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు అడవి భూములను కాపాడుతామని, ఒకవైపు ప్రగల్భాలు పలుకుతా ఉంటే దాదాపు 280 ఎకరాల అటవీ భూమికి రెక్కలు వస్తే రెవెన్యూ అధికారులు కానీ అటవీ అధికారులు చోద్యం చూస్తున్నారు అని వాస్తవానికి నరవ దళిత దళితవాడలో 50 సంవత్సరాలుగా నివాసముంటున్నప్పటికీ ఏ ఒక్క దళితునికి రెండు ఎకరాల ప్రభుత్వ భూమి మూడు సెంట్లు స్థలం దక్కలేదని ఆ దళితులకు భూములు ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు అవిశ్రాంత పోరాటం నిర్వహిస్తామని రెవిన్యూ అధికారులు ఇవ్వకపోతే ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలు పార్టీ ప్రతి పేదవాడికి మేమే పద్దుతామని ఆయన హెచ్చరించారు కలసపాడు రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వో, ఆర్ ఐ, తాసిల్దారి వరకు ముడుపులు తీసుకోవడం పరిపాటిగా మారిందని , అందుకే ఇంత పెద్ద ఎత్తున భూ ఆక్రమణలు జరుగుతున్నాయని వీటిపై బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి ఒక టాస్ స్పోర్ట్స్ టీం ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, సహాయ కార్యదర్శి పి.వి.రమణ, కలసిపాడు మండల కార్యదర్శి సునీల్, వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజు, ఏరియా కార్యవర్గ సభ్యులు రవికుమార్, కేశవ, సనమాల చెన్నయ్య, సఫా, చాంద్ భాష, చిన్నప్ప,,, గ్రామ ప్రజలు హృదయ రాజు, బాలయ్య, వీరేంద్ర చంద్రశేఖర్, అభినయ్, పెద్ద నాగయ్య, మరియమ్మ, జ్యోతి, రమేష్ కొత్తపల్లి భాస్కరు అదేక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు

# ఆశలు మాత్రమే మిగిలిన అన్నదాతలకు

## రైతులను పూర్తిగా నిరాశపరిచిన చంద్రబాబు ప్రభుత్వం

## రైతన్నలకు మేలు చేసింది వైయస్ జగన్మోహన్ రెడ్డి

## వైయస్సార్సీపి జిల్లా రైతు అధ్యక్షుడు సంబటూరు ప్రసాద్ రెడ్డి




కమలాపురం, మేజర్‌న్యూస్: అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని పేండ్లిమర్రి మండలంలో నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులను పూర్తిగా నిరాశకు గురి చేశారని వైయస్సార్సీపీ జిల్లా రైతు అధ్యక్షుడు సంబటూరు ప్రసాద్ రెడ్డి విమర్శించారు, కమలాపురం వైయస్సార్ పార్టీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొదటి ఏడాది రైతులను పూర్తిగా పక్కనపెట్టిన చంద్రబాబు, ఈ సంవత్సరం కూడా ప్రకటించిన రూ.20,000 ఆర్థిక సహాయం మాట మారి మాయమైందన్నారు, ఎంతో ఎదురు చూసిన రైతులు ఉల్లి పంటకు హెక్టారుకు రూ.50 వేల రూపాయలు విడుదల చేస్తారని ఆశపడ్డా, అందులో కూడా నిరాశే మిగిలిందని పేర్కొన్నారు, పంటల బీమా కింద రూ.173 కోట్లు అకౌంట్లలో జమవుతాయని నమ్మిన రైతులకు కనీసం ఆ అంశంపై ప్రభుత్వం నోరు కూడా విప్పలేదన్నారు, మొంతా తుఫాను కారణంగా వరి, ఉల్లి, పత్తి పంటలు దెబ్బతిన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, అరటి పంటకు ధరలు లేక రైతులు పొలాలలోనే పండ్లు వదిలేస్తున్నా పరిస్థితిని ప్రస్తావించలేని స్థితి వచ్చిందన్నారు, వరి వద్దు అనే ఉత్ప్రేక్షతో రైతులను అవమానించేలా మాట్లాడడం చంద్రబాబుకు సర్వసాధారణమైందన్నారు, రైతులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అనే విషయాన్ని చంద్రబాబు ఒప్పుకోకుండా, కొన్ని ప్రభుత్వాలు ఆదుకుంటాయి, కొన్ని ఆదుకోవు అని అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తుండడం దురదృష్టకరమన్నారు, గతంలో వోల్టా చట్టం పేరుతో 100 అడుగుల కంటే లోతు బోర్లు వేయనీయమని చెప్పిన అదే చంద్రబాబు, ఈరోజు రైతు ప్రీతిని ప్రస్తావించడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు, రైతుల మానసపుత్రికలైన ఆర్బీకేలను పక్కన పెట్టి ప్రైవేటు గ్రోమోర్ సెంటర్‌ను సందర్శించడం చంద్రబాబు పక్షపాతం స్పష్టంగా చూపిస్తున్నదన్నారు, ఆర్ బి కే లలో వైయస్ జగన్ పేరు వినిపించకుండా ఉండేందుకు ప్రభుత్వ వనరులను పక్కన పెట్టి ప్రైవేటు సెంటర్లను ప్రోత్సవిానస్తున్నారని ఆరోపించారు, ప్రతి అంశాన్ని ప్రైవేటు చేతుల్లోకి అప్పగించాలని చంద్రబాబు భావిస్తున్నారన్నారు, రాయలసీమకు సాగునీటిని నేనే తెప్పించానని చెప్పుకునే చంద్రబాబు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని, 1996లో జీఎన్ఎస్ఎస్, కిష్టస్వామి కమిటీలు ఈ ప్రాజెక్టు గ్రావిటీ ద్వారా సాధ్యం కాదని చెప్పిన విషయాన్ని ఆయనే గుర్తు చేసుకోవాలన్నారు, అలాగే ఉచిత విద్యుత్‌పై రైతులను హేళన చేసిన చంద్రబాబుకు రైతులపై ప్రేమ లేదు, ప్రకటనలకే పరిమితమని అన్నారు..

# మురుగు కాలువలు శుభ్రంగా ఉంచండి




**కడప క్రైమ్,మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని అన్ని డివిజన్లో మురుగు కాలువలు ఎప్పటికప్పుడు నీరు నిలవ లేకుండా చెత్త చెదారం తొలగించాలని నగరపాలక సంస్థ ప్రజా వైద్యాధికారి సౌధా గిరి రమేష్ సంబంధిత శానిటేషన్ ఇన్స్పెక్టర్లకు తెలిపారు. బుధవారం కడప నగరంలోని 28 వ డివిజన్ కృష్ణ సర్కిల్, మేకల దొడ్డి, ఆకులు వీధి, దేవుని కడప రోడ్డు ప్రాంతాలలో పర్యటించి పారిశుద్ధ్య కార్మికులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా క్లాప్ ఆటోలు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. పలు సమస్యలపై ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని వారికి తెలిపారు. డివిజన్లో ఏదైనా జఠలమైన సమస్య ఉన్నట్లయితే ప్రజా వైద్యాధికారి కి, కమిషనర్ దృష్టికి తీసుకురావాలని కోరారు. రోడ్ల పై డంపింగ్ పాయింట్ల వద్ద చెత్త నిల్వ ఉండ కుండా ఎప్పటికప్పుడు తొలగించాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. దోమలు ఉత్పత్తి కాకుండా ఉండేందుకు ప్రతిరోజు పగటిపూట మోరీల మధ్యలో ఫాగింగ్ చేయాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్, లు సెక్రటరీలు, సంబంధిత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.